# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 183 | శనివారం 28-6-2025 | పేజీలు : 12 | వెల-3


## ఇది వృద్ధాశ్రమమా?... నరకమా?



- నోయిడాలోని ఆనంద్ నికేతన్ వృద్ధాశ్రమంపై అధికారుల దాడులు
- వృద్ధులను బంధించి, అపరిశుభ్ర వాతావరణంలో ఉంచిన వైనం
- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో వెలుగులోకి దారుణం
- 30 ఏళ్లుగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఆశ్రమం నిర్వహణ
- 42 మంది వృద్ధులను రక్షించి, ప్రభుత్వ కేంద్రానికి తరలింపు
- చేర్చుకోవడానికి రూ. 2.5 లక్షలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు

2లో

## మంత్రి సీతక్కపై మావోయిస్టుల ఆగ్రహం



2లో

ఆదివాసీల హక్కుల ఉల్లంఘనపై సీతక్క మౌనాన్ని తప్పుపట్టిన మావోలు

కాంగ్రెస్ తెచ్చిన పెసా, 1/70 చట్టాలను గుర్తు చేసిన మావోయిస్టులు

జీవో 49ని రద్దు చేయాలని డిమాండ్

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

2లో



పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని



## గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా

- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హోటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం

2లో

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

## విజయవాడలో టూరిజం సదస్సు..
### క్యారవాన్లను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- విజయవాడలో ఘనంగా టూరిజం కాన్‌క్లేవ్ ప్రారంభం
- రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం
- బాబా రామ్‌దేవ్‌తో కలిసి క్యారవాన్లను ప్రారంభించిన సీఎం
- టూరిజం రంగంలో రూ. 10,039 కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం
- విశాఖ, అమరావతి, తిరుపతిలో కొత్త హోటళ్ల నిర్మాణానికి ఒప్పందాలు

2లో

ఏపీలో పర్యాటక రంగానికి సరికొత్త ఉత్తేజం ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ రంగంలో ఏకంగా రూ. 2 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రణాళికలో భాగంగా విజయవాడలో ఈ రోజు టూరిజం కాన్‌క్లేవ్‌ను ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు



## బీఆర్ఎస్ వల్లే 'బనకచర్ల' గొడవ



### కమీషన్ల కోసమే గోదావరిపై కాళేశ్వరం నిర్మాణం: మంత్రి ఉత్తమ్

బనకచర్ల ప్రాజెక్టు వివాదానికి బీఆర్ఎస్సే కారణమని భారీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు న్యాయం జరిగేదాకా ఆ ప్రాజెక్టుపై పోరాడతామని తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో రూ.350కోట్లతో చేపడుతున్న జాన్‌పహాడ్

## ఎల్లుండి నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు

మిగతా 2లో



నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

## జగన్ కారును తనిఖీ చేసిన ఆర్టీఏ అధికారులు



## ఫోన్ ట్యాపింగ్ కేసు... నేడు సిట్ విచారణకు హాజరుకానున్న ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ

2లో



# గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా

**ఐటీని మించి ఉద్యోగాలు** భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్** రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృధా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హెూటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్** ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక** మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.



# కూచిపూడి నృత్య ప్రదర్శన లో పాల్గొన్న హస్రిత

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చేందిన నాంపెల్లి హస్రిత తిరుపతిలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది.వారి కుటుంబ సభ్యులు మరయు గ్రామస్తులు హస్రితను అభినందిచడం జరిగింది.

# ఇది వృద్ధాశ్రమమా?... నరకమా?

ఆదరణ కరువై, చివరి దశలో ఆసరా కోసం వృద్ధాశ్రమాలకు వచ్చే అభాగ్యులకు నరకం చూపిస్తున్న ఓ ముఠా దారుణం నోయిడాలో వెలుగు చూసింది. ఆనంద నికేతన్ పేరుతో నడుపుతున్న ఓ వృద్ధాశ్రమంలో వృద్ధులను చిత్రహింసలకు గురిచేస్తున్న విషయం బయటపడటంతో అధికారులు కంగుతిన్నారు. కొందరిని గదుల్లో బంధించి, మరికొందరి చేతులు కట్టేసి అమానుషంగా ప్రవర్తిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. దాడులు నిర్వహించిన అధికారులు అక్కడ నెలకొన్న దయనీయ పరిస్థితులను చూసి చలించిపోయారు.

**సోషల్ మీడియాతో బట్టబయలు** నోయిడా సెక్టార్ 55లోని సీ-5 బ్లాక్‌లో ఆనంద నికేతన్ పేరుతో చాలాకాలంగా ఓ వృద్ధాశ్రమం నడుస్తోంది. అయితే, ఇక్కడి వృద్ధుల పట్ల నిర్వాహకులు అత్యంత క్రూరంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆశ్రమంలోని దయనీయ పరిస్థితులను చూపే కొన్ని ఫొటోలు, వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై స్పందించిన నోయిడా పోలీసులు, ఉత్తరప్రదేశ్ మహిళా కమిషన్, రాష్ట్ర సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా ఆశ్రమంపై మెరుపు దాడులు చేశారు.

**బేస్‌మెంట్‌లో నిర్బంధం, చేతులకు కట్లు** అధికారులు ఆశ్రమంలోకి ప్రవేశించి చూడగా అక్కడి దృశ్యాలు వారిని విస్తుపోయేలా చేశాయి. ఓ మహిళ చేతులను వెనక్కి విరిచి కట్టేసి ఉండగా, పలువురు పురుషులను బేస్‌మెంట్‌లోని గదుల్లో నిర్బంధించి ఉంచారు. చాలామందికి ఒంటిపై సరైన దుస్తులు కూడా లేవు. మలమూత్రాలతో తడిసిన బట్టలతోనే వారంతా కాలం వెళ్లదీస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై అక్కడి నిర్వాహకుడిని ప్రశ్నించగా, అతడి నుంచి సరైన సమాధానం రాలేదు.

**30 ఏళ్లుగా అనుమతుల్లేకుండానే...!** విచారణలో మరో విస్తుపోయే నిజం బయటపడింది. గడిచిన 30 ఏళ్లుగా ఈ ఆశ్రమాన్ని ఎలాంటి రిజిస్ట్రేషన్, ప్రభుత్వ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు తేలింది. అక్రమంగా నిర్వహిస్తున్న ఈ కేంద్రాన్ని వెంటనే సీజ్ చేస్తున్నట్లు మహిళా కమిషన్



సభ్యులు ప్రకటించారు. ఇక్కడున్న 42 మంది వృద్ధులను రక్షించి, వారిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంరక్షణ కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వ్యక్తిని ఆశ్రమంలో చేర్చుకునేందుకు నిర్వాహకులు రూ. 2.5 లక్షలు వసూలు చేయడంతో పాటు, నెలవారీ ఖర్చులు అదనంగా తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ చేరిన వారిలో చాలామంది నోయిడాలోని ఉన్నత కుటుంబాలకు చెందిన వారేనని తెలిసింది.

# ఎల్లుండి నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# మంత్రి సీతక్కపై మావోయిస్టుల ఆగ్రహం

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కకు మావోయిస్టుల నుంచి తీవ్ర హెచ్చరిక ఎదురైంది. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు భంగం వాటిల్లుతున్నా, మంత్రిగా సీతక్క ఏమాత్రం స్పందించడం లేదని మావోయిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఈరోజు ఒక ప్రకటన విడుదల కావడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అటవీ, పోలీస్ అధికారులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా మంత్రి సీతక్క మౌనంగా ఉండటాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో కాంగ్రెస్ పార్టీయే తీసుకొచ్చిన పెసా, 1/70 చట్టాలను మంత్రిగా సీతక్క విస్మరించారా అంటూ తమ లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఆమె గిరిజనుల హక్కుల గురించి మాట్లాడకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సీతక్క పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 49పై మావోయిస్టులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జీవోను అడ్డం పెట్టుకొని కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ జీవో వల్ల రాష్ట్రంలోని మూడు జిల్లాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను తీసుకొచ్చారని ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. వివాదాస్పదమైన జీవో నెం. 49ని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని మావోయిస్టులు తమ లేఖలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించినట్లు సమాచారం. ఈ లేఖ ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.

# జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..

పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది. కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# విజయవాడలో టూరిజం సదస్సు..
# క్యారవాన్లను ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు పర్యాటక క్యారవాన్లను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవడమే ఈ కాన్‌క్లేవ్ ముఖ్య ఉద్దేశం. పెట్టుబడులను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా కల్పించింది. ఈ నిర్ణయం ద్వారా పర్యాటక రంగంలో పరిశ్రమలకు లభించే అన్ని రకాల ప్రోత్సాహకాలు, రాయితీలు వర్తించనున్నాయి ఈ సదస్సు వేదికగా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) సుమారు రూ. 10,039 కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకోనుంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో భారీ హెూటళ్ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పందాలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ పెట్టుబడులతో రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా భారీగా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# బీఆర్ఎస్ వల్లే 'బనకచర్ల' గొడవ

జవహర్, బెట్టెతండా ఎత్తిపోతల పథకాల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు బదులుగా గోదావరిపై దేవాదుల, సీతారామ, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే బనకచర్ల వివాదం ఉండేదికాదన్నారు. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్లు వృథా చేసిందని, అదే డబ్బును గోదావరిపై ఇతర ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే రాష్ట్రం సస్యశామలం అయ్యేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతుల ప్రయోజనాల కోసం కాదని, బీఆర్ఎస్ నేతల కమీషన్ల కోసమని విమర్శించారు. ఆ ప్రాజెక్టు మీద తెచ్చిన అప్పుకు ఏటా వడ్డీల రూపంలో రూ.16వేల కోట్లు కడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అప్పులను, తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిని 811 టీఎంసీలు కేటాయిస్తే.. అందులో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అప్పటి నీటి పారుదల మంత్రి హరీశ్ లిఖితపూర్వకంగా కేంద్రానికి తెలియజేశారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో తెలంగాణకు న్యాయం జరిగేదాకా పోరాడతామని అన్నారు.

# జగన్ కారును తనిఖీ చేసిన ఆర్టీఏ అధికారులు

**రెంటపాళ్ల పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటన**

**కారు ఫిట్‌నెస్‌ను పరిశీలించిన రవాణా శాఖ అధికారులు**

**ప్రస్తుతం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వాహనం**

వైసీపీ అధినేత జగన్ బుల్లెట్ ప్రూఫ్ కారును రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఇటీవల పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించి ఈ తనిఖీ చేపట్టారు. ఏపీ 40 డీహెచ్ 2349 రిజిస్ట్రేషన్ నంబరు గల ఈ కారును ప్రస్తుతం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల జగన్ రెంటపాళ్లలో పర్యటించినప్పుడు సింగయ్య అనే వ్యక్తి జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడి దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ ఘటనపై తీవ్ర కలకలం రేగింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ దర్యాప్తులో భాగంగానే మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ (ఎంవీఐ) గంగాధర ప్రసాద్ నేతృత్వంలోని బృందం కారు సాంకేతిక పరిస్థితిని, ఫిట్‌నెస్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. తనిఖీ అనంతరం వాహనాన్ని తదుపరి విచారణ నిమిత్తం పోలీసుల ఆధీనంలోనే ఉంచారు. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్‌రెడ్డిలను నిందితులుగా చేర్చిన విషయం తెలిసిందే.

# ఫోన్ ట్యాపింగ్ కేసు... నేడు సిట్ విచారణకు హాజరుకానున్న ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ

**వేగవంతమైన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు**

**విచారణకు హాజరుకావాలంటూ ఆర్కే, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి నోటీసులు**

**ఇప్పటికే 228 మంది వాంగ్మూలాలు నమోదు**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగవంతం చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా పలువురు ప్రముఖులకు నోటీసులు జారీ చేస్తోంది. తాజాగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణకు (ఆర్కే), చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి సిట్ నోటీసులు అందించింది. వివరాల్లోకి వెళితే, ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం నమోదు చేసేందుకు విచారణకు హాజరుకావాలని వేమూరి రాధాకృష్ణకు సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు ఉదయం 11 గంటలకు సిట్ ఎదుట హాజరుకావాలని ఆ నోటీసులో స్పష్టం చేశారు. స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) వద్ద లభ్యమైన కాల్ డిటైల్ రికార్డ్స్‌లో (సీడీఆర్) రాధాకృష్ణ ఫోన్ నంబర్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో, కేసు దర్యాప్తులో ఆయన వాంగ్మూలం అవసరమని భావించి నోటీసులు పంపినట్లు తెలిపారు. దీంతో ఆయన శుక్రవారం సిట్ అధికారుల ముందు హాజరుకానున్నారు. మరోవైపు, బీజేపీ సీనియర్ నేత, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా సిట్ నుంచి పిలుపు అందింది. ఆయన ఫోన్‌ను కూడా ట్యాప్ చేసినట్లు ఆధారాలు లభించడంతో విచారణకు రావాలని అధికారులు కోరారు. 2023 నవంబర్ నెలలో అప్పటి ఎస్ఐబీ అధికారి ప్రణీత్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలోనే ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు.

# చెంచుగూడెం మల్కి మహేంద్ర కు 35 వేలు ఆర్థిక సాయం అందజేసిన: మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**చాగలమర్రి జూన్ 27 పల్లె వెలుగు** చాగలమరి మండలం చెంచుగూడెం లో ఈనెల 15వ తేదీన గూడానికి చెందిన మల్కి మహేంద్ర పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది ఈ సందర్భంగా మండల వైకాపా నాయకులు వైకాపా పార్టీ తరఫున 35 వేల రూపాయలు మరియు నిత్యవసర సరుకులను ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజాంద్రారెడ్డి శుక్రవారం నాడు మల్కి మహేంద్ర కు 35 వేల రూపాయల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చాగలమర్రి వైకాపా నాయకులు. ఆపద సమయంలో ఆర్థిక సాయం చేసినందుకు వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి వైకాపా నాయకులు కార్యకర్తలు గంగుల అభిమానులు పాల్గొన్నారు.

# జూరాలపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

**30 ఏళ్లయినా ప్రాజెక్టు చెక్కు చెదరలేదు**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జీఎంఆర్, మేఘారెడ్డి**

**హైదరాబాద్, జూన్ 27** జూరాల ప్రాజెక్టు కూలిపోతోందంటూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జి.మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్), తూడి మేఘారెడ్డి ధ్వజమెత్తారు. అది కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టని, 30 ఏళ్లయినా చెక్కు చెదరలేదని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా హాల్లో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. 'ప్రాజెక్టులోని 62 గేట్లు పనిచేస్తున్నాయి. 4 గేట్లకు మరమ్మతులు చేయాలి. తాగునీటి కోసం జూరాలలో ఏడాది పొడవునా నీళ్లు నిల్వ ఉంచుతుండటంతోనే మరమ్మతులకు ఇబ్బంది అవుతోంది. తప్పుడు ప్రచారం చేయడం వల్లనే బీఆర్ఎస్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓడింది' అని మధుసూధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మేఘారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేసి స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందాలన్నది బీఆర్ఎస్ నేతల ఆలోచన అని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లు ఇస్తే ఆ ప్రాజెక్టు పూర్తవుతుందంటూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వారికి తామే రూ.3 వేల కోట్లు ఇప్పిస్తే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తారా అంటూ సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసేది ఇందిరమ్మే అని చెప్పి ప్రజలే ఆమెను ప్రధానిని చేశారని, ఇక బీజేపీ నేతలు ఎమర్జెన్సీ డ్రామాలు బంద్ పెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. హైకోర్టులో కేసు ఉన్నందున ఎన్నికలను ప్రభుత్వం ఆపిందని స్పష్టం చేశారు.



# కమిషనర్ ఆదేశాలతోపరుగులు తీస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28:** పల్లెలు పరిశుభ్రముగా కనపడాలి. గ్రామీణ ప్రాంతాల రోడ్లపై ఎక్కడా చెత్త అనేది కనపడకూడదు. జిల్లా పంచాయతీ అధికారులు అనునిత్యం తనిఖీలకై వెళ్లి పరిశీలించాలి అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ రెండు రోజుల క్రితం అధికారులను ఆదేశిస్తూ హెచ్చరికలు కూడా జారీ చేయడం జరిగింది. కమిషనర్ ఆదేశాలతో ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు టం చనుగా ఉదయం 6 గంటలకు గ్రామాలకు చేరుకుంటున్నారు. గ్రామాలలో హరిత రాయబారులు పొడి చెత్తను ఎత్తివేసే పనిలో ఉన్నారా లేదా అన్న విషయాలను పరిశీలిస్తున్నారు. పనిచేయని హరిత రాయబారులను సున్నితంగా హెచ్చరించి పనులకు ఉసిగొల్పుతూ ఉన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులతో ఇలాంటి విభేదాలు మనస్పర్థలు పెట్టుకోకుండా పనులు చేసుకోవాలని కమిషనర్ ఆదేశించడం జరిగింది. విభేదాలు మనస్పర్థల మాట అటు పక్కన పెడితే చాలా పంచాయతీలలో ఈ విషయంలో సర్పంచులు మొహం చాటేస్తున్నారన్నది బహిరంగ రహస్యం. ఇంటర్ ఆక్టివ్ వాయిస్ రెస్పాండ్ సిస్టం ( ఐ వి ఆర్ యస్ ) పరిధిలో ఉన్న బండి ఆత్మకూరు, రామాపురం, సింగవరం, పెద్దదేవలాపురం, గాలి చెన్నయ్యపాలెం, కాకునూరు,ఎర్రగుంట్ల, పెద్దదేవలాపురం, లింగాపురం, కడమల కాలువ, బి కోడూరు, భోజనం, గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు పొడి చెత్తను ఎత్తించి వేసే కార్యక్రమంలో నిమగ్నం అయిపోయారు. గ్రామీణ రక్షిత నీటి సరఫరా పథకానికి సంబంధించి లీకేజీలను మరమ్మత్తు లు చేయించడంలో కూడా కార్యదర్శులు తల మునకలవుతూ ఉన్నారు. గత మూడు రోజులుగా గ్రామాలలో హరిత రాయబారులు ఉదయమే ప్రత్యక్షమై పొడి చెత్తను తీసుకొని వెళుతూ ఉండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిని ఇదేవిధంగా కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



# శ్రీశైల మల్లన్న సేవ లో టీ.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**పల్లె వెలుగు శ్రీశైలం** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తెలంగాణ టీ.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్ద చేరుకున్న టీ.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలికిన ఆలయ అధికారులు, అర్చకులు అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్ననారు. దర్శనం అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగ తీర్థప్రసాదాలను అర్చకులు అందచేశారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు




**సి బెళగల్ పల్లెవెలుగు జూన్ 27** క్షయ (టిబి) వ్యాధి నీ నియంత్రించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సి బెళగల్ మండల పిహెచ్చుసి డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి మరియు డివిజన్ టిబి సూపెర్వైసర్ నాగ మహేంద్ర తెలిపారు, శుక్రవారం రోజు కృష్ణాందొడ్డి గ్రామంలో 104 వాహనం వద్ద 60సం పైన వారికి, బీపీ,సుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్న వారికి గళ్ళ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆరు(6) నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి పోషకాహారం కోసం ప్రభుత్వం నెలకు 1000 చొప్పున చెల్లిస్తుందన్నారు ,ఇది అంటువ్యాది అయిన తగుజగ్రతలు తీసుకుంటే 6నెల్లలోపు వ్యాధి నీ పూర్తిగా నయం చేయవచ్చుఅన్నారు కార్యక్రమంలో డా . మిథున్ కుమార్ రెడ్డి. ఆయుష్ డా.ప్రసాదరెడ్డి ,టీబీ సూపెర్వైసర్ నాగ మహేంద్ర , సూపెర్వైసర్ మంగమ్మ ఏంఎల్ హెచ్ పి ఏఎన్ఎం ఆశలు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి.

### పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు.శుక్రవారంనాడు స్థానిక ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు టర్నింగ్ సర్కిల్ నందు పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆదోని పట్టణంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తూ పుస్తకాలు మరియు దుస్తులు అని ప్రత్యేక ఫీజుల రుసుములను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆదోని పట్టణంలోని పాఠశాలలు పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని అన్నారు. పర్యవేక్షణ చేయాల్సినటువంటి విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రులను ఫీజుల రూపంలో నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా స్పెషల్ ఫీజు స్కూల్ డే ,అన్యువల్ డే అంటూ డబ్బే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆర్టీఈ చట్టాన్ని ఆదోని పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు జయకర్,కిరణ్,మహేష్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలిపిన టిడిపి లీగల్ సెల్ నాయకులు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏసిపి) గా నంద్యాల నియోజకవర్గ మిట్నాల గ్రామానికి చెందిన నంద్యాల జిల్లా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు అడ్వకేట్ శీలం నాగ రాజేశ్వర్ రెడ్డి కి నియమించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కి టిడిపి నంద్యాల లీగల్ సెల్ సభ్యులు వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీడీపీ లీగల్ సెల్ స్టేట్ సెక్రటరీ పీడీహెచ్ బాబు , చాబోలు ఇలియాస్ , అస్మద్దీన్ మరియు నంద్యాల జిల్లా టిడిపి లీగల్ సెల్ సభ్యులు ప్రసాద్ రెడ్డి , నంద్యాల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గొల్ల జయకృష్ణ , ప్రతాప్ రెడ్డి , అడ్డగాల్ల వెంకటేశ్వర్లు , భూమా వెంకట్ రెడ్డి , వెంకటేశ్వరరావు , రఘు ప్రకాష్ , ఎస్సై ఖలీల్ , సాయిరాం , తదితరులు పాల్గొన్నారు.




## నోటి కాలి వ్యాధులు గొర్రెలకు వచ్చే అంటువ్యాధులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 28:** నోటి కాలి వ్యాధులు గొర్రెలకు వచ్చి అంటువ్యాధులని బండి ఆత్మకూరు పార్నపల్లె పశు వైద్యాధికారులు అనూష జోష్నాదేవిని పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రగుంట్ల ఈర్నపాడు గ్రామాలలో మేకలకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మరణ జీవుల వలన కలిగే ఇతర వ్యాధులు కూడా గొర్రెలకు సోకుతాయని అన్నారు. దీనివలన తీవ్రమైన జ్వరం పాల దిగుబడి తగ్గడం నోరు కాళ్లు పొరుగు మీద పుండ్లు రావడం వంటివి లక్షణాలు ఉంటాయని అన్నారు . బోర్డర్ వ్యాధి కారణంగా గొర్రె పిల్లలతో పుట్టుకతో వచ్చే లోపాలకు కారణం అవుతుందని అన్నారు. గొర్రెలు మేకలు చీలి గిట్ట నిండే జంతువుల లో సంచరించే ఒకానొక తీవ్రమైన వైరల్ అంటువ్యాధిని అన్నారు. ఈ వ్యాధి కారక క్రిమి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి గాలి ద్వారా వ్యాపిస్తుందని ముఖ్యంగా గాలిలో చీమ శాతం అధికంగా ఉన్నప్పుడు ఒక చోట నుండి మరొక చోటికి త్వరగా వ్యాపిస్తుందని అన్నారు. ఈ వ్యాధులు గొర్రెలకు, మేకలకు రాగుంట ఉండేది కు ముందు జాగ్రత్తలు చర్యగా టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. వ్యాధి పీడిత పశువుల పుండ్లకు ఒక శాతం పొటాషియం పరమాంగనేటు గ్రామంలో కడగాలని అన్నారు కాళ్ళ మీద బొబ్బలకు యాంటీసెప్టికు నోటిలోని పుల్లకు బోరిక్ యాసిడ్ గ్లిజరిన్ వాడవచ్చునని అన్నారు. ప్రత్యేకించి గొర్రెలను మేకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న గొర్రెలు మరియు మేకల నటల నివారణ కార్యక్రమాలను రైతులు వినియోగించుకోవాలని పశు వైద్యాధికారులు అనూష, జోష్నా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు



## లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన శీలం నిర్మల కు (రూ..1,50,000) లక్ష 50 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోన్నాపురం కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరమును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్ , తులసి రెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల స్థానిక 19వ వార్డు పోన్నాపురం కాలనీలో ఎలిషేద్దాయి బిల్డింగ్ లో 19 వ వార్డు ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (షేక్ మున్న) ఆధ్వర్యంలో శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఏర్పాటు చేయబడిన ఉచిత వైద్య శిబిరం ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం , అజాగ్రత్తగా వ్యవహరిస్తారని , వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ప్రజలకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారన్నారు . ఈ శిబిరం నందు జనరల్ సర్జరీ , ఆప్తమాలజీ , కార్డియాలజీ , డెర్మటాలజీ , ఆర్థో , గైనకాలజీ మరియు చెవి , ముక్కు , గొంతు సంబంధించిన వ్యాధులకు సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిషేద్దాయి సన్నిధి ఫౌండేషన్ అధినేత ఇమ్మానియేలు , ప్రభు ఇమ్మానియేలు , మాజీ ఎంపీటీసీ ఈడీగా జనార్దన్ గౌడ్ , గొల్ల రమణ , ఖాజా శంకర్ , సుబ్బు , బైరెడ్డి సుబ్బయ్య , కోడూరు శ్రీనివాసులు , కెసిపి పుల్లయ్య , అడ్వకేట్ హరి , పుట్ట నాగరాజు , విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా , అబ్దుల్లా , నాగేశం , సురేష్ చౌదరి , సానికల రాము , చలపతి , షేక్ ముర్తుజా , సురేష్ , నాగన్న , సతీష్ , స్టోర్ డీలర్ జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఒబామాతో కలిసి కనిపించకపోవడంపై.. నోరువిప్పిన మిషెల్!

పుకార్లకు చెక్ పెడుతూ అసలు విషయం వివరించిన మాజీ ప్రథమ మహిళ తమ విడాకులపై గత కొంతకాలంగా వస్తున్న పుకార్లకు అమెరికా మాజీ ప్రథమ మహిళ మిషెల్ ఒబామా తనదైన శైలిలో చెక్ పెట్టారు. తాను, తన భర్త, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కలిసి ఎందుకు ఎక్కువగా బయట కనిపించడం లేదో ఆమె స్పష్టం చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రతి నిమిషం ఫోటోలు పోస్ట్ చేసే వయసు తమది కాదని, తమకు 60 ఏళ్లు వచ్చాయని ఆమె సరదాగా వ్యాఖ్యానించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో మిషెల్ ఒబామా మాట్లాడుతూ తమ వైవాహిక జీవితంపై వస్తున్న వదంతులపై స్పందించారు. "నేను నా భర్తతో కలిసి డేటింగ్‌కు వెళ్లిన ఫోటోలు సోషల్ మీడియాలో కనిపించకపోవడంతో మా పెళ్లి బంధం ముగిసిపోతోందని పుకార్లు మొదలవుతున్నాయి. నిజానికి మాకు 60 ఏళ్లు వచ్చాయి.

## భారీగా పతనమైన బంగారం ధర

అంతర్జాతీయంగా సానుకూల పవనాలు వీయడంతో దేశీయ మార్కెట్లో బంగారం ధర పతనమైంది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒప్పందంపై ఆశాజనక నివేదికలు రావడంతో పెట్టుబడిదారులు బంగారంపై అమ్మకాలకు మొగ్గు చూపారు. దీనికి తోడు లాభాల స్వీకరణ కూడా తోడవడంతో పసిడి ధర ఒక్కరోజే భారీగా దిగివచ్చింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.930 తగ్గి రూ.97,670కి చేరింది. గురువారం ముగింపు ధర రూ.98,600గా ఉన్నట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అదేవిధంగా, 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.850

# నగరంలో ఉన్న జగన్నాథ గట్టు వద్ద కుడా నిధులతో

## పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి




### కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో ఉన్న జగన్నాథ గట్టు వద్ద కుడా నిధులతో పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు.. శుక్రవారం నగరంలోని చాణిక్యపురి కాలనీలో ఉన్న కుడా కార్యాలయంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారితో కలిసి కుడా బోర్డ్ సమావేశాన్ని కుడా వైస్ చైర్మన్ మరియు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య నిర్వహించారు.. ఈ సందర్భంగా కుడా పరిధిలో పలు గ్రామాల్లో జరిగిన పనులపై చర్చించారు.. నగరంలో ఉన్నటువంటి జగన్నాథ గట్టు వద్ద చిల్డ్రన్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా చైర్మన్ జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు.... అదే విధంగా మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు గాను పోలీస్ శాఖకు డ్రోన్ ల మంజూరు కు బోర్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు... సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, డిటిసి శాంత కుమారి, డిఏఓ శ్రీనివాసులు, కుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

### ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. . ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టరేట్ లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, రాజకీయ పార్టీ ప్రతినిధులు బిజెపి తరపున సాయి ప్రదీప్ , జనసేన పార్టీ తరఫున మంజునాథ్, బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్టిక్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరఫున తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ పి.రాజు, కాంగ్రెస్ పార్టీ తరఫున బజారన్న పాల్గొన్నారు.ల



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



### కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశాలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (యన్‌క్యాప్) పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన నగరంలో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. యన్‌క్యాప్ కార్యక్రమం ద్వారా సుంకేసుల రోడ్డు, మద్దూర్ నగర్, బి.క్యాంపు పోస్ట్ ఆఫీస్ నుండి సి.క్యాంపు టిటిడి కళ్యాణ మండపం వరకు, బి.క్యాంపు విజ్ఞన్ మందిర్ ప్రాంతాల్లో రహదారి ఇరువైపులా ఖాళీ ప్రదేశాలపై రహదారుల నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు, కిమ్స్ ఆస్పత్రి రహదారిలో విభాగినిల్లో మొక్కలు నాటుట, సుద్దవాగు పూడికతీత పనులు పూర్తి చేయవల్సిన పనులను కమిషనర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, మనోహర్ రెడ్డి, నరేష్, బిల్డింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, ట్రైనీ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# రామసుబ్బారెడ్డి మృతి పై విచారణ జరపాలి

### మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన మునగాల రామసుబ్బారెడ్డి మృతి పై విచారణ జరపాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మసీదుపురం గ్రామానికి మాజీ ఎమ్మెల్యే చేరుకొని, రామసుబ్బారెడ్డి మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులతో అతని మృతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. రామసుబ్బారెడ్డి అనుమానస్పద స్థితిలో మృతి చెందడంతో హత్యగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో ప్రతివీధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండటంతో, మద్యం మత్తులోనే గోడవలు, హత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నేర నియంత్రణ, ప్రజలకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలి .






**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలి.**

**నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలి.**

**జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళల్లో గస్తీని పటిష్ట చేయాలి.**

**మహిళల పై జరిగే నేరాల నివారణ కు గట్టి చర్యలు చేపట్టాలి.**

**శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీలు బాగా చేయాలన్నారు. (%వీంఎు%) మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ తో రాత్రి గస్తీలలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించి, వాటిని నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్ళను పట్టుకోవాలన్నారు. నేర పరిశోధనలలో నిందితులను గుర్తించడంలో వేలి ముద్రల విశ్లేషణ యొక్క ప్రాముఖ్యత చాలా ఉందన్నారు. సిసియస్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. దొంగతనాల నివారణకు , ప్రాపర్టీల రీకవరికి కృషి చేయాలన్నారు. బేసిక్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు పాటించాల్సిన విధులు, నైతిక ప్రమాణాలు, రోల్ కాల్స్, చట్టాన్ని అమలు చేయడంలో ప్రజలకు న్యాయం చేయాలన్నారు.

**డయల్ 100 బాగా పని చేయాలన్నారు.** పోక్సో కేసులలో నివేదికలు త్వరగా సిద్దం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించాలన్నారు. రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

**డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు.** మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి విషయాల పట్ల పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా పోలీసు అధికారులు బ్రీఫింగ్ చేయాలన్నారు. సచివాలయ మహిళా పోలీసుల విధుల గురించి ఆరా తీశారు. విధుల పట్ల వారి సేవలను సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేగ దూడ మృతి.

మహానంది, పల్లె వెలుగు మహానందిలోని అడవి ప్రాంతంలో చిరుత పులి హల్చల్ చేసింది. గురువారం సాయంత్రం మహానంది ఫారం గ్రామం సమీపంలోని శ్రీ వెంకటేశ్వర పశు పరిశోధన స్థానంలోని ఆవులను మేపేందుకు పాలేరు వాగు సమీపంలోని అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఆవుల గుంపు పై చిరుత పులి దాడి చేసిందని స్థానికులు తెలిపారు. ఈ చిరుత పులి దాడిలో లేగ దూడ మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన లేగ దూడకు అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో పశు వైద్యులు పంచనామ నిర్వహించారు.దీంతో గ్రామంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



# శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద

పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.... శ్రీశైలం జలాశయంకి కొనసాగుతున్న వరద .ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుండి 1,08,325 క్యూసెక్కుల వరద నీరు.శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం వచ్చి చేరుతోంది.జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 1,08,325 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా



మొదలవ్వలేదు అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 865.70 అడుగులగా ఉంది అలానే జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 125.1322 టీఎంసీలుగా ఉంది.

# మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి.






## జులై 8వ తేదీ సిపిఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయండి. కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక. కర్షక విధానాలను ప్రతిఘటించాలి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** సిపిఐ పట్టణ మహాసభలు జులై 8 వ తారీఖున రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వివేకానంద ఆడిటోరియం లో జరుగు పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు పి. మురళీధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు అన్నారు. సిపిఐ సంజీనగర్ గేట్ శాఖ మహాసభ సిపిఐ శాఖ కార్యదర్శి దానం అధ్యక్షత నిర్వహించారు.

**ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లధనాన్ని మొత్తాన్ని తీసుకొస్తానని చెప్పి, నల్లధనాన్ని మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థకు తరలించిన ఘనుడు మోడీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను నరేంద్ర మోడీ మోసం చేశారని, కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్లగా తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు . కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అనేలా కార్మిక చట్టాలలో మార్పు చేయడానికి చూస్తుందని, వాటిని కార్మిక సంఘాలన్నీ మరో విప్లవాతకమైన పోరాటానికి సిద్ధమై ప్రతిఘటించాలని కోరారు దేశంలోరైతులకు గిటుబాటు ధరలు కల్పించకుండ రైతుల నడ్డి విరుస్తున్నారని రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నరేంద్ర మోడీ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచుపెడుతున్నాడని , గత ఎన్నికల ముందు నరేంద్ర మోడీ రైతుల వద్దకు వచ్చి ధర్నా చేస్తుంటే రైతులకు సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చి క్షమాపణలు చెప్పి తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులను నట్టేట ముంచాడని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాలలో విఫలమైందని తెలిపారు . నరేంద్ర మోడీ నియంతృత్వ విధానాలను అవలంబిస్తున్నారని నియంతృత్వ విధానాలను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తేనే మోడీ నియంతృత్వ విధానాలకు సమాధి పలికినట్లు అవుతుందని అన్నారు. రాష్ట్రంలోనే 26 జిల్లాలలో మహాసభలు పూర్తి అయిన తర్వాత ఆగస్టు 23, 24, 25, తేదీలలో ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహాసభలు పూర్తి అయిన తర్వాత సెప్టెంబర్ నెలలో చండీఘర్ లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఈ సంవత్సరంలో పార్టీ మహాసభలు జరుపుకోవడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని వారు అన్నారు.

భారతదేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ మత విద్వేషాలను రగిలిస్తుందని వారు మండిపడ్డారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను రైతులను యువతను మోసం చేస్తూనే వస్తున్నాడని కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ శాఖ మహాసభలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు పాల్గొన్నారు . అనంతరం సంజీవనగర్ గేట్ సిపిఐ నూతన శాఖను 11 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . శాఖ కార్యదర్శిగా సిద్ధిక్ , సహాయ కార్యదర్శులుగా దానం, నాగార్జున లను ఎన్నుకోవడం జరిగింది .

# పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు.



**మహానంది, పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# విద్యార్థులకు పలకలు నోటుబుక్కులు పంపిణీ




**నంద్యాల ప్రతినిధి. జూన్ 27 . (పల్లె వెలుగు ):** అఖిల భారత వాణిజ్య పరిశ్రమల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సల్ల రమేష్. ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా హుస్సేన్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం 1వార్డు పీవీ నగరులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వందేమాతరం గీతం రూపకర్త బంకింగ్ చంద్ర చటర్జీ జయంతి సందర్భంగా స్వతంత్ర పోరాటంలో వందేమాతరం యొక్క గీతం ప్రాముఖ్యతను కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు పిల్లలకు వివరించడం జరిగింది. తదుపరి పపిల్లలకు పలకలు, బలపాలు,నోటుబుక్కులు పెన్సిల్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతపల్లి చంద్రశేఖర్. కర్నూలు బసవరాజు. బచ్చు రాజు. సుర్వీపల్లి శివ నరసింహ గౌడ్.కాతా సుదర్శన్ రెడ్డి. బద్రి శెట్టి రవికుమార్. ఇమ్మడి వెంకట రామకృష్ణుడు.బన్నూరు వెంకటేశ్వర్లు. మోహన్ పృధ్వీరాజ్.తుమ్ శివారెడ్డి .మధుర స్వీట్స్ చైర్మన్ లింగా రెడ్డి నాగరాజు.పాల్గొనడం జరిగింది.



# ఆలమూరు గ్రామంలో మలేరియా వ్యతిరేక నివారణ వారోత్సవాలు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండలం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆలమూరు గ్రామంలోని ప్రాథమికోన్నత మెయిన్ పాఠశాల లో మలేరియా వ్యతిరేక నివారణ మాస ఉత్సవాలు గురించి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ వై శివ చంద్రారెడ్డి మలేరియా గురించి పాఠశాల లో విద్యార్థులకు వివరించడం జరిగినది. మలేరియా దోమ అపరిశుభ్రమైన వాతావరణం లో పెరుగుతుంది .దీనిని ఆడ అనాఫిలిస్ దోమ అని అంటారు .ఈ దోమ కుట్టడం వలన చలి జ్వరము, తలనొప్పి ,ఒళ్ళు నొప్పులు వస్తాయి .ఈ దోమ రాత్రిపూట మాత్రమే కుడుతుందని ఇవి మనుషుల వాసన పసి కడతాయని ఇవి మనుషుల రక్తం త్రాగి జీవిస్తాయని వీటికి చిన్న పెద్ద, పేద గొప్ప అనే తారతమ్యం ఉండదని ఈ దోమలు మనుషులను కుడితే ప్రమాదమని మరి చిన్నపిల్లలకు ,గర్భవతులకు కుడితే చాలా ప్రమాదమనీ కనుక మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన మన ఇంటి చుట్టూ మరియు మన పరిసరాలు చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం వలన ఈ మలేరియా నుండి చాలా వరకు మనల్ని మనము కాపాడుకో గలుగుతాము అని దోమల వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బోదకాలు లాంటి జ్వరాలు వస్తాయి. కనుక మీరంతా మీ పాఠశాల లోఎక్కడైనా నీటి నిలువలు ఉంటే మరియు పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రంగా ఉంటే మీరంతా కలిసికట్టుగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి మరియు భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి వేడిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి ఇప్పుడు వాతావరణ మార్పుల కారణంగా విరేచనాలు వాంతులు అయ్యే అవకాశాలు ఉన్నందున మీరంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని మరియు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలి అని పిల్లలకు ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగినది .



మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగినది. అక్కడ వంట చేసే వారికి మీరు చేతులు శుభ్రంగా కడుక్కొని వంట చేయాలి అని చేతికి గోళ్లు లేకుండా చూసుకోవాలి మీరంతా శుభ్రంగా వంట చేసి పిల్లలకు పెట్టాలి మీరు ఈ జాగ్రత్తలు పాటించడం వలన పిల్లలకు ఆహారం వలన అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి అని అక్కడ పిల్లలకు మరియు వంట చేసే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత మరియు అధ్యాపక బృందం ఆరోగ్య బోధనా అధికారి రత్నాలు, రాముడు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కెవికె లో డ్రిప్పు విధానాలపై సమీక్ష సదస్సు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 27** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కర్నూల్

ఎమ్మిగనూరు మండలం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో డ్రిప్పు వాటిపై విధి విధానాలపై సమీక్ష సదస్సు నిర్వహించారు.హెచ్ ఓ,ఎంఎఓ, డిసిఓ,డీలర్,ఎఫ్ సి ఓ తో ఆదోని క్లస్టర్ ఏరియా సమావేశం నిర్వహించిన ఏపీ డి ఫిరోజ్ ఖాన్, 2025 నుండి 2026 సంవత్సరం గాను7000 హెక్టర్ లో టార్గెట్ కర్నూల్ జిల్లాకు ఇవ్వడం అయినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సబ్సిడీ కంటే డ్రిప్పు,మరియు స్పిన్కర్ లో పరికరాలపై ఎస్సీ,ఎస్టీ కి100 శాతం వస్తుందని తెలిపారు.బీసీకి 5 ఎకరాల నుండి 10ఎకరాల వరకు సబ్సిడీ 90% వస్తుంది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఐ ఇంజనీర్ హంపన్న,హెచ్ ఓ వాణి,అపర్ణ,రఘు,ఎం ఐ ఏ ఓ భాష,నాగరాజు,సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం రూ.4 కోట్ల 78 లక్షల 54 వేల 875 రూపాయల నగదు





**పల్లె వెలుగు శ్రీశైలం....** నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో నీ ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి,అమ్మ వార్ల ఉభయ ఆలయాలు,పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా ఇందులో ఆలయాల హుండీ ద్వారా 4 కోట్ల 70 లక్షల 34 వేల 342 రూపాయల నగదు మరియు అన్నదాన వితరణ హుండీల ద్వారా 8 లక్షల 20 వేల 533 రూపాయలు రాగా మొత్తంగా 4 కోట్ల 78 లక్షల 54 వేల 875 రూపాయలు శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రాబడిగా లభించిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 31 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్టు ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు.ఈహుండి లెక్కింపులో నగదుతో పాటు బంగారం వెండి లెక్కించవలసి ఉండగా అప్రైజర్ లేని కారణంగా ఈరోజు జరిగిన హుండీ లెక్కింపులో బంగారం వెండి లెక్కించలేదని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ఈ హుండీ లెక్కింపులో వివిధ విదేశీ కరెన్సీ ఈ లెక్కింపులో లభించాయని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య దేవస్థానం ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు....





# సాకర్ స్టార్ రొనాల్డో కనీవినీ ఎరుగని డీల్...

పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో తన కెరీర్‌కు సంబంధించి నెలకొన్న అన్ని ఊహాగానాలకు తెరదించాడు. సౌదీ అరేబియాలోని అల్-నాసర్ క్లబ్‌తో తన ప్రయాణం ముగిసిందని కొద్ది వారాల క్రితం సంకేతాలు ఇచ్చినప్పటికీ, అనూహ్యంగా అదే క్లబ్‌తో మరో రెండేళ్ల పాటు కొనసాగేందుకు అంగీకరించాడు. 2027 వరకు రొనాల్డో తమతోనే ఉంటాడని, ఇందుకోసం ఫుట్‌బాల్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని భారీ ఒప్పందం కుదిరిందని అల్-నాసర్ యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.





## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా . ఆదేశించారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిస్థాయిలో పోలీసుల సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు పోక్స్ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ చట్టం ప్రకారం బాలబాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు చేసిన శిక్షార్హులు అవుతారని తెలియచేసారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 పనిచేస్తుంది. అత్యవసర సమయంలో ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు అని తెలిపారు. మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి...

## పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో డిఈవో షంషుద్దీన్ వినతి...



కాజీపేట మండలం పల్లె వెలుగు జూన్ 27 అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్థానిక డీఈఓ కార్యాలయంలో డీఈఓ షంషుద్దీన్ గారికి వినతిపత్రం అందజేశారు... ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ..... ఖాజీపేట మండల పరిధిలో ఉన్నటువంటి బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖ ఆదేశాలను ధిక్కరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నర్సరీకి అడ్మిషన్ పొందాలంటే బుక్స్%ఙ%యూనిఫామ్ కు 8000 వేలు, ట్యూషన్ ఫీజు 25000 వేలు, అడ్మిషన్ ఫీజు 10000 రూపాయలు కట్టాలంటూ అక్రమంగా బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల యాజమాన్యం వసూలు చేస్తున్నారని,10 వ తరగతికి 2 లక్షల రూపాయలు వరకు వివిధ రకాల ఫీజుల పేరిట వసూలు చేస్తున్నారని, పాఠశాలలో బుక్స్ యూనిఫామ్ అమ్మకూడదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నప్పటికీ వారి ఆదేశాలను పట్టించుకోకుండా బుక్స్, యూనిఫామ్ అమ్ముతున్నారన్నారు, కేవలం నర్సరీకి అడ్మిషన్ ఫీజు 10000 వేలు రూపాయలు కట్టాలంటున్నారని వారు వాపోయారు,విద్యా హక్కు చట్టం సెక్షన్ 42 ప్రకారం ప్రతి ప్రవేట్ పాఠశాలలో 25 శాతం (ఎస్సి 10 శాతం, ఎస్టీ 4 శాతం, బీసీ 6 శాతం, అనాధ, వికలాంగులకు 5 శాతం) ఉచితంగా సీట్లు కేటాయించాలని ప్రభుత్వం చెబుతున్న, చట్టం చేసిన ఆ చట్టాన్ని ధిక్కరించారని, బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వడం లేదన్నారు, కావున జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థి తల్లిదండ్రులను నిలువునా దోపిడీ గురిచేస్తూ ధనార్జనే ధ్యేయంగా విద్యను వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు విద్యా వ్యాపారం చేస్తున్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.... ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు సాయి,వెంకటేష్,మురళి,సుధీర్ పాల్గొన్నారు..

## ఎలెక్ట్రిక్ స్కూటీ బ్యాటరీ పేలి మహిళ దుర్మరణం

ఎర్రగుంట్ల మండలం పల్లె వెలుగు జూన్ 27 పోట్ల దుర్తి గ్రామం ఎలెక్ట్రిక్ స్కూటీ బ్యాటరీ పేలిన ఘటనలో ఎర్రగుంట్ల మండలంలోని పోట్లదుర్తికి చెందిన ఉండేల వెంకట లక్ష్మమ్మ, (62) దుర్మరణం చెందింది.శుక్రవారం తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో తమ ఎలక్ట్రికల్ స్కూటీ ఛార్జింగ్ పెట్టి పక్కన ఉన్న సోపానందు పడుకుంది కొద్ది సేపటి తర్వాత బ్యాటరీ ఒక్క సరిగా పేలిపోయింది.ఈ ఘటనలో వెంకట లక్ష్మమ్మ కు మంటలు వ్యాపించి ఘటనా స్థలంలోనే మృతి చెందారు...



# స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండి.





## స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగిస్తే అడ్డుకుంటాం: - సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ హెచ్చరిక

బి మఠం పల్లె వెలుగు జూన్ 27 రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తే అడ్డుకుంటామని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బ్రహ్మంగారిమఠం మండలంలో శుక్రవారం పాతూరు, అంబేద్కర్ నగర్, రవీంద్ర నగర్ లోని ప్రతి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా ప్రజలకి అవగాహన కల్పించి స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని హామీ ఇచ్చి నేడు అధికారం లోకి వచ్చాక అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆయన అన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోవింద్, సుబ్బమ్మ, అజయ్, కార్యకర్తలు అరవింద్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో ఘోర విషాదం: నదిలో కొట్టుకుపోయిన 18 మంది కుటుంబ సభ్యులు

పాకిస్థాన్‌లో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. విహారయాత్రకు వెళ్లిన ఒకే కుటుంబంపై వరద రూపంలో మృత్యువు విరుచుకుపడింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది గల్లంతయ్యారు. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. సమాచారం ప్రకారం, ఒక కుటుంబానికి చెందిన 18 మంది సభ్యులు విహారయాత్ర కోసం స్వాత్ లోయకు వచ్చారు. వారు స్వాత్ నది వద్ద ఉన్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీనితో స్వాత్ నదికి ఒక్కసారిగా వరద నీరు భారీగా పోటెత్తింది.

## హెూలీ స్టిక్ హాస్పిటల్స్, గాంధీ రోడ్ ,

ప్రొద్దుటూరు. పల్లె వెలుగు జూన్ 27 ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు శు భవార్త హెూలీ స్టిక్ హాస్పిటల్స్ వారు జులై 1వ తేదీన ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఉచితంగా గుండె సంబంధిత ఈసీజీ, 2డి ఈ సి హెచ్ ఓ మరియు ఎముకలు, కీళ్లు, నరములు సంబంధిత మరియు బిపి, షుగర్, థైరాయిడ్ మొదలగు సమస్యలకు స్పెషలిస్ట్ డాక్టర్ల చే ఉచితంగా చూడబడును కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవలసినదిగా కోరుతున్నాము, తేదీ : 01-07-2025 మంగళవారం మరియు 2-7 -2025 బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థలం: శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్, హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు.

## ఎలెక్ట్రిక్ స్కూటీ బ్యాటరీ పేలి మహిళ దుర్మరణం



ఎర్రగుంట్ల మండలం పల్లె వెలుగు జూన్ 27 పోట్ల దుర్తి గ్రామం ఎలెక్ట్రిక్ స్కూటీ బ్యాటరీ పేలిన ఘటనలో ఎర్రగుంట్ల మండలంలోని పోట్లదుర్తికి చెందిన ఉండేల వెంకట లక్ష్మమ్మ, (62) దుర్మరణం చెందింది.శుక్రవారం తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో తమ ఎలక్ట్రికల్ స్కూటీ ఛార్జింగ్ పెట్టి పక్కన ఉన్న సోపానందు పడుకుంది కొద్ది సేపటి తర్వాత బ్యాటరీ ఒక్క సరిగా పేలిపోయింది.ఈ ఘటనలో వెంకట లక్ష్మమ్మ కు మంటలు వ్యాపించి ఘటనా స్థలంలోనే మృతి చెందారు...

## నట్టలనివారణ డి వాల్మింగ్ మందు త్రాపించాలి

### పశువైద్యాధికారి డాక్టర్ కే దస్తగిరి :



శిరివెళ్ళ: పల్లె వెలుగు-మండల పరిధిలోని కాదర బాధర గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు ను శిరివెళ్ళ పశు వైద్య కారి డాక్టర్ కే .దస్తగిరి శుక్రవారం త్రాపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలం ముందు గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ మందు తప్ప నిసరిగా త్రాపించాలన్నారు. ఈ నట్టల నివారణ మందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తెచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో 18 మందికి సన్న ఇవాళ పెంపకం దారులకు చెందిన 1976 గొర్రెలు , 114 మేకలకు డి వార్మింగ్ మందులను త్రాపించామన్నారు. నట్టల మందు లను త్రాపించిన జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం జూన్ నెల 26 నుండి జూలై 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, పశుసంవర్తక కె. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన: వంకదార తేజస్విని:

### అభినందించిన గ్రామస్తులు:





శిరివెళ్ళ : పల్లె వెలుగు- మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వైయస్సార్ నాయకులు సుబ్బ సత్యనారాయణ, అనురాధమ్మ దంపతుల కూతురు తేజస్విని కి డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా కోటపాడు గ్రామంలో కేక్ కట్ చేసి ఇరివురి పంచిపెట్టి సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు అభినందించారు.. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వంకధార అనురాధమ్మ సుబ్బ సత్యనారాయణ కూతురు తేజస్విని పాండిచ్చేరిలో డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు, మండల వైయస్సార్ నాయకులు అభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేజస్విని గోల్డ్ మెడల్సే కాకుండా ఎక్కువ డాక్టర్ రేట్ పట్టాలు పోంది ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.

## మహానంది క్షేత్ర అన్నదానంలో భక్తుల సంఖ్య పెంపు..



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలోని దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానం సంఖ్యను వారంలో మూడు రోజులు 500 మందికి ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి పెంచడం జరిగిందని ఆలయ ఏఈవో మధు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..ప్రతివారంలో శని, ఆది, సోమవారాల్లో 500 నుంచి 600 మంది వరకు భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు.మిగతా రోజుల్లో 300 మంది 400 మంది వరకు ఉచిత అన్నప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతిరోజు ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు అన్నదానం చేస్తామన్నారు. ఇందుకోసం హైదరాబాద్ లోని ఎల్బీనగర్ మార్కెట్టుకు చెందిన పలువురు దాతలను కూరగాయలను కోరామని తెలిపారు. భక్తుల సంఖ్యను పెంచడంతో ఎక్కువ మొత్తంలో కూరగాయలను అందజేయడానికి దేవస్థానం తరుపున అన్నదానం ఇన్చార్జి రామ్ శివతోపాటు వేదపండితులు రవిశంకరఅవధాని,హనుమంతరాయశర్మలు కోరడం జరిగిందన్నారు. అనంతరం వేద పండితులు దాతలను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, వేద ఆశీర్వచనాలతో పాటు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మంజీరా డ్యామ్‌కు పగుళ్లు... స్పందించిన ప్రభుత్వం

మంజీరా డ్యామ్‌కు పగుళ్లు వచ్చాయంటూ కొద్ది రోజులుగా జరుగుతోన్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ఈ వదంతుల నేపథ్యంలో రాహుల్ బొజ్జా శుక్రవారం నేరుగా మంజీరా బ్యారేజీని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. డ్యామ్ నిర్మాణాన్ని, దాని పటిష్టతను అధికారులతో కలిసి పరిశీలించారు.

# ఆయా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**పుస్తకాల అమ్మకాన్ని అధిక ఫీజులు అరికట్టలేని ఎనిమిది జిల్లాల విద్యాశాఖ అధికారులు... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్....**

కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 27 కడప నగరంలోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్జెడి వారి కార్యాలయం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాయలసీమ వ్యాప్తంగా 8 జిల్లాల విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో అక్రమ పుస్తకాల విక్రయాలను అధిక ఫీజులను అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు విమర్శించారు, ఆయా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి పెంచి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి విజిట్లు చేపించకుండా ధనార్జనే ధ్యేయంగా చేసుకొని మండల విద్యాశాఖ అధికారులను డ్యూటీలు చేసినా చేయకపోయినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మరి కొంతమంది మండల విద్యాశాఖ అధికారులు 10 సంవత్సరాలు దాటిన కూడా అదే మండలానికి పరిమితంగా ఉన్న ఆయా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల కోసం పనిచేయాల్సిన విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అన్యాయం చేస్తూ పనిచేస్తున్నారని వారు విమర్శించారు, కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలల్లో ఎటువంటి పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయకుండా పేరెంట్స్ కమిటీ ప్రకారం ఫీజులు ఏర్పాటు చేయకుండా వచ్చిన ఫీజు అమౌంట్ను స్కూల్ డెవలప్మెంట్ కోసం ఉపయోగించకుండా వారి ఆదాయాన్ని పెంచుకుంటున్నారు తప్ప స్కూల్ ఫ్యాకల్టీ కి గాని స్కూల్ డెవలప్మెంట్ కోసం కానీ ఒక్క రూపాయి ఖర్చు చేయడం లేదని నామమాత్రపు బిల్లులు ఆడిట్లో చూపిస్తూ పాపం కడుపుతున్నారని ఇటువంటి పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వారు హేళన చేశారు, మరికొన్ని పాఠశాలలు పర్మిషన్ లేకపోయినా నడుపుతున్నారు వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవని మండలానికి ఇద్దరు ఎంఈఓ లు ఇచ్చినా కూడా వీళ్లు ఏమాత్రం విద్యార్థులకు ఉపయోగపడటం లేదని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు కోసము మాత్రమే పనిచేస్తున్నారని వారు విమర్శించారు, ఏ ఒక్క పాఠశాలలో విద్యార్థులకు మానసికంగా ఉపయోగపడే ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించడంలో పూర్తి నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు, మరి కొన్ని పాఠశాలలో క్వాలిఫై టీచర్స్ లేకుండా క్వాలిఫై టీచర్స్ అయితే ఎక్కువ జీతం ఇవ్వవలసి వస్తుందని రికార్డ్స్ లో మాత్రం క్వాలిఫై వాళ్ళు ఉంటారు, చూసేదానికి మాత్రం క్వాలిఫై టీచర్లు లేరని అపార్ట్మెంట్లలో షాపింగ్ కాంప్లెక్స్ లో కనీసం మౌలిక వసతులు మరుగుదొడ్లు,మంచినీరు విద్యార్థులకు సరిపడా గదులు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఆయా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులపై తక్షణమే రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి గారు ఇటువంటి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పుస్తకాల అమ్మకాన్ని అధిక ఫీజులను అరికట్టాలని లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు పవన్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.....




# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వై ,బాలనాగిరెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 27 పెద్దకడుబూరు మండలం మేకడోణ గ్రామంలో వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్ మాజీ సర్పంచ్ దాస్ ఈరన్న మనీ హనోకు, శాంతి రాజు, తదితరులు పాల్గొన్నారు

# కోట గుళ్లలో ఎంపీడీవో దంపతుల పూజలు



భూపాలపల్లి జూన్ 27 పల్లె వెలుగు ప్రతినిధి : గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం ఎంపీడీవో ఎల్ ,భాస్కర్, అనసూయ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి, పూజలు నిర్వహించారు. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది





## మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి జూన్ 27 పల్లె వెలుగు ప్రతినిధి: దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు.అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.







# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి శ్రీధర్ బాబు




భూపాలపల్లి జూన్ 27 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అధునాతంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని ఆదేశించారు.కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్ లను సమకురుస్తామని మంత్రి తెలిపారు.హై స్కూల్ లలో కూడా డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

**- రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి, వెల్దండ మండల అధ్యక్షుడు జంగయ్య.**

**- వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండా రేషన్ డీలర్ గమ్లికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత.**



వెల్దండ జూన్ 27 ( పల్లె వెలుగు) : ప్రతి నెల రేషన్ బియ్యం ఇచ్చే క్రమంలో దుమ్ము, ధూళితో డీలర్లు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం బారిన పడుతున్నారని, అనారోగ్యం కారణాలతో మృతి చెందిన రేషన్ డీలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వెల్దండ మండల అధ్యక్షుడు జంగయ్య కోరారు. ఇటీవల వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తాండ రేషన్ డీలర్ గమ్లి భర్త తావూర్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు.. దీంతో శుక్రవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని రేషన్ డీలర్ గమ్లికి అందజేశారు.. కుటుంబ సభ్యులను ఓదార్చారు.. రేషన్ డీలర్ గమ్లి భర్త తావూర్యా నాయక్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు.. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు నరసింహ, బాలరాజు,చంద్రశేఖర్, వెంకటయ్య,జగదీశ్వర్, ఆర్కే గౌడ్, మల్లేష్, గణపతి, శ్రీనివాసులు, గోపాల్, తదితరులు ఉన్నారు.

# దమ్మాయిగూడ కమిషనర్ ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

జూన్ 27. పల్లె వెలుగు దినపత్రిక దమ్మాయిగూడ: దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి ని మున్సిపల్ బీఆర్ఎస్ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వారంతా పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నాను నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనందాస్ లక్ష్మీనారాయణ గౌడ్

జూన్ 27 పల్లె వెలుగు దినపత్రిక. దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్‌గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనందాస్ లక్ష్మీనారాయణ గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా దూరం తగ్గుతుంది ప్రజలకు రోడ్డు నిర్మాణంతో ఎంతో మేలు: మంత్రి శ్రీధర్ బాబు





**భూపాలపల్లి జూన్ 27 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి నుండి తూండ్ల వరకు 4 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు దూరా భారం తగ్గుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.శుక్రవారం మలహర్ మండలం కిషన్ రావు పల్లి నుండి భూపాలపల్లి వన్ ఇంక్లైన్ వరకు 4.70 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, తాడిచర్ల లో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం వల్ల తాడిచర్ల, మల్లారం, తాండ్ల గ్రామాలతో పాటు మంథని నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి 23 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు. రహదారి నిర్మాణానికి అటవీ అనుమతులు రావడం చాలా కష్టంతో కూడుకున్నప్పటికి ప్రభుత్వ చొరవ, విశేష కృషి చేసి రహదారి నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేపించినట్లు తెలిపారు. ఈ రహదారిని నిర్మాణం వల్ల మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి దూరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా దూరం తగ్గుతుందని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా రహదారి నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తాడిచర్ల డేంజర్ జోన్ కు సంబంధించి భూసేకరణ చేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్కు నిర్మాణం వల్ల చిన్నారులు ఆడుకోవటానికి అలాగే వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుందని అన్ని మండల కేంద్రాల్లో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు నిరంతరం ఉపయోగపడే పనులు చేపడుతున్నదని, ప్రజలు ఇచ్చిన అవకాశం మేర అన్ని పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జియా అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే కేసులు కఠిన చర్యలు తహసీల్దార్ అశోక్ కుమార్



**జూన్ 27. పల్లె వెలుగు దినపత్రిక.** కీసర : ప్రభుత్వ భూములు, చెరువుల నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు. కీసర మండలంలో కొంత కాలంగా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు కీసరలో తమ సిబ్బందితో నిఘా వేసి పట్టుకున్నారు. కీసర బుధవారం రాత్రి నాలుగు టిప్పర్ లారీలను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. కీసరలో పట్టుకున్న లారీలను కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ కు స్వాధీనం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన లారీలకు ఒక్కో లారీకి రూ. 10 వేల చొప్పున నాలుగు లారీలకు రూ. 40 వేలు, ఒక హిటాచికి రూ. 20 వేలు, మొత్తం రూ. 60 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమంగా మట్టిని తరలిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మళ్ళీ పట్టుబడితే ఒక్కో వాహనానికి రూ. 1 లక్ష రూపాయల జరిమానా విధించి, వాహనదారుల యజమానులపై కేసులు నమోదు చేసి, బైండోవర్ చేస్తామని తెలిపారు.



## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న స్థానిక శాసనసభ్యులు



**కల్వకుర్తి జూన్ 27(పల్లెవెలుగు):** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు రోడ్ల పనులు శంకుస్థాపన ఈరోజు 34 కోట్ల 70 లక్షల రూపాయల విలువైన %దీ% రోడ్లు %ఉ% బ్రిడ్జిలకు ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణ రెడ్డి గారు, ఎంపీ డాక్టర్ మల్లు రవి గారు మరియు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారు శంకుస్థాపన చేశారు. చాంద్రాయణపల్లి వద్ద చారకొండ నుండి చాంద్రాయణపల్లి వరకు 4.50 కోట్లతో నిర్మించే %దీ% రోడ్డుకు, చాంద్రాయణపల్లి వద్ద గోకారం నుండి తుర్కలపల్లి మధ్యలో 4.60 కోట్లతో నిర్మించే బ్రిడ్జికి, %జీ% నగర్ నుండి పొల్కంపల్లి వరకు జంఘారెడ్డిపల్లి %ఉ% తిమ్మరాశిపల్లి మీదుగా 25.60 కోట్లతో నిర్మించే %దీ% రోడ్డుకు మరియు ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో షట్టర్లను ప్రారంభించారు.లి ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, చారకొండ, వెల్దండ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టియుడబ్ల్యూ జే (ఐజేయు) 3 మడలాల కన్వీనర్ గా పుల్ల రవితేజ నియామకం



**భూపాలపల్లి జూన్ 27 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజె ఐజెయు చిట్యాల,టేకుమట్ల,మొగుళ్ళపల్లి మూడు మండలాల కన్వీనర్ గా పుల్ల రవితేజ (ఆర్ బి న్యూస్ రిపోర్టర్ ) ను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతల శ్యామ్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న రవితేజను నియమించామని జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం ఎన్నికైన రవితేజను తోటి జర్నలిస్టు మిత్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఐజేయు జిల్లా నాయకులు కాత్రేవుల ఐలన్న ప్రెస్ క్లబ్ నాయకులు కట్కూరి శ్రీనివాస్,బుర్ర రమేష్,గుర్రపు రాజమౌళి,సరిగోమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత ఆహ్వానం మేరకు ఆమె ఇంటికి కేంద్ర సహాయమంత్రి

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించేలా చొరవ చూపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలేను కోరారు. శుక్రవారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన అథవాలే, కవిత ఆహ్వానం మేరకు ఆమె నివాసానికి వెళ్లారు. కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లు చాలాకాలంగా రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని ఆమె కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక సంస్థల్లో బీసీలకు వారి జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని ఆమె అన్నారు.

## ఏసీబీకి పట్టుబడినప్రభుత్వ అధికారులను, శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి.

**ఏసీబీకి సమాచారం ఇచ్చి ప్రజాధనాన్ని కాపాడిన వ్యక్తులకు ఉద్యోగం, ఉపాధి కల్పించాలి. వారిని దేశభక్తులుగా ప్రకటించాలి.**

**నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏసీబీ కోర్టులను ఏర్పాటు చేయాలి**

**ప్రతి ప్రభుత్వ ఆఫీసు ముందు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్స్ పెట్టాలి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



**దిల్ సుఖ్ నగర్ (గ్రేటర్ హైదరాబాద్) పల్లె వెలుగు)** జూన్ 27 ) అవినీతి అక్రమాలతో ఏసీబీకి పట్టుబడిన అధికారులను, ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని, వారి స్థానంలో ఏసీబీకి పట్టించి ప్రజాధనాన్ని కాపాడిన వ్యక్తులను దేశభక్తులుగా ప్రకటించి, వారి అర్హతను బట్టి వారికి ఉద్యోగం, ఉపాధి కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. దేశంలో అవినీతి, అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, అక్రమ సంపాదన లక్ష్యంగా పనిచేస్తున్న అవినీతి, అధికారుల అండతోనే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఏసీబీ కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు. ఈ విషయంలో త్వరలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో కార్యాచరణను చేబట్టబోతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏసీబీ చురుకుగా పనిచేస్తుందని ఆయన ప్రశంసించారు. ఒకసారి రెడ్ హ్యాండెడ్ గా తప్పు చేసి పట్టుబడ్డవారికి క్లీన్ చిట్ ఇవ్వడం తగదని ఆయన అన్నారు. అలాంటి వారిని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోకుండా కఠినమైన చట్టాలను తీసుకురావాలని న్యాయస్థానాలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఖజానాను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి చేతిలో ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లెం భరత్ రాజ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులు రాగం శ్రీశైలం యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ లావణ్య, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు బాతరాజు సిద్దు పాల్గొన్నారు.

## పూరి - జగన్నాథ రథయాత్ర

ఇది తొమ్మిది రోజుల పాటు జరిగే పండుగ. ఈ సమయంలో, మూడు దేవతా విగ్రహాలు (జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర) మూడు పెద్ద రథాలపై ఊరేగింపుగా తీసుకెళ్లబడతాయి. జగన్నాథ రథయాత్ర అనేది భారతదేశంలోని ఒడిశా రాష్ట్రంలోని పూరి నగరంలో జరిగే ఒక ముఖ్యమైన హిందూ పండుగ. ఇది విష్ణువు అవతారమైన జగన్నాథుడికి అంకితం చేయబడింది. ఈ యాత్రలో, జగన్నాథుడు, బలభద్రుడు మరియు సుభద్ర విగ్రహాలను భారీ చెక్క రథాలపై ఊరేగింపుగా తీసుకెళతారు. ఈ రథాలను భక్తులు లాగుతారు, మరియు వారు గుండిచా ఆలయానికి చేరుకుంటారు, అక్కడ వారు వారం రోజుల పాటు ఉంటారు. తరువాత, వారు తిరిగి జగన్నాథ ఆలయానికి చేరుకుంటారు. రథయాత్రలో మూడు ముఖ్యమైన రథాలు ఉంటాయి:

**జగన్నాథ రథం:** దీనిని నందిఘోష, గరుడధ్వజ లేదా కపిధ్వజ అని కూడా అంటారు.

**బలభద్ర రథం:** దీనిని తాళధ్వజ అని కూడా అంటారు.

**సుభద్ర రథం:** దీనిని పద్మధ్వజ లేదా దేవదళన అని కూడా అంటారు. రథయాత్ర అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది భక్తులకు దైవ దర్శనం మరియు ఆధ్యాత్మిక అనుభూతిని పొందే ఒక ప్రత్యేకమైన అవకాశం. లక్షలాది మంది భక్తులు ఈ పండుగలో పాల్గొంటారు మరియు జగన్నాథుని ఆశీస్సులు పొందుతారు.

ఒడిశా: నేడు పూరీ జగన్నాథుడి రథయాత్ర 12 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా 275 ఏఐ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా రథయాత్ర విధుల్లో 10 వేల మంది జవాన్లు రద్దీ దృష్ట్యా భక్తుల కోసం ప్రత్యేక రైళ్లు

**జై జగన్నాథ :** ఈ రథయాత్రలో, జగన్నాథుడు సోదరి సుభద్ర మరియు సోదరుడు బలభద్రతో కలిసి సంవత్సరానికి ఒకసారి ప్రసిద్ధ గుండిచా మాత ఆలయానికి వెళ్తారు.ఈ పవిత్ర రథయాత్రలో, జగన్నాథుడు తన సోదరి మరియు సోదరుడితో కలిసి నగరం మొత్తాన్ని పర్యటిస్తాడు. ఈసారి జగన్నాథుని రథయాత్ర చాలా అరుదుగా జరగనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద పండుగయిది అశేష భక్తజన సందోహం మధ్య జరుగనున్నది నవ దినములు కొనసాగే గొప్ప వేడుకయిది పూరీలో జరిగే జగన్నాథ రథయాత్ర యిది జగన్నాథుడు అన్న బలభద్ర సోదరి సుభద్ర ముగ్గురు మూర్తులతో జరిగే యాత్ర మూడు రథాలలో ఊరేగే భక్తజన యాత్ర ఆధ్యాత్మిక శోభను పంచేటి రథయాత్ర నందిఘోష తాళధ్వజ దేవదళన మూడురథాలలో ఠీవిగా ఆశీనులై నగర వీధులలో రాజవంశీయులు దారులు శుభ్రపరుస్తుండగా భక్తులను దీవిస్తూ ముందుకు సాగేటి యాత్ర గు%శీ%డిచా మాత ఆలయంలో వారంరోజులు గడిపి భక్తులు జయ జయకారాలు చేస్తుండగా తిరిగి యథాస్థానానికి చేరుకునే యాత్ర జయహో జగన్నాథ్ జయ జయహో జగన్నాథ్



## తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి విరాళం

### 21,116/- విరాళం అందించిన కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**కడ్తాల్ జూన్ 27(పల్లె వెలుగు) :** కడ్తాల్ మండలం,కాన్గుబావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి చేయూత అందించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి 21,116/- రూలు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు.మారుమూల ప్రాంతాలలో నిర్మించే దేవాలయాలకు ప్రభుత్వం తోడ్పాటునందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్యా నాయక్,మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్,గోప్య నాయక్,శ్రీను నాయక్,బాలు నాయక్,రాజు నాయక్ మరియు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన పాతకాలం కరెంట్ కేబుల్ వైర్






**జూన్ 28 పల్లెవేలుగు దినపత్రిక:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో చీర్యాల గ్రామంలో రోడ్ నంబర్. రెండవవార్డులో అత్యంత ప్రమాదకరంగా కరెంట్ కేబుల్ వైర్ ఉన్నది. భారీ గాలికి. వర్షం వచ్చినప్పుడల్లా ఈ కరెంట్ వైరులోనుంచి పొగలు వస్తు ఉంటాయి అని కీసర ఏ ఈ గారి దృష్టికి చాలాసార్లు తీసుకువచ్చామని ఎలాంటి ఫలితం లేదని ఇకనైనా ఎలాంటి ప్రమాదం జరగకముందే దాదాపు 100మీటర్ల ఈవైరును మార్చగలరని స్థానిక కాలానివాసులు, గ్రామస్తులు మనవి చేస్తున్నారు



# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.





**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జి లు చాతాళ్ళ రమేష్ మాదిగ**

**రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ**

**ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 27: ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఉరటం గ్రామంలో ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జి చాతాళ్ళ రమేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని దైర్యం కలిగింది. ఆ దైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు 9% రిజర్వేషన్లు దక్కాయి.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు , వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు . కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గజ్జల స్వామి మాదిగ ఉపాధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి అంబాల సాగర్ మాదిగ సహాయక కార్యదర్శి గజ్జల ప్రశాంత్ మాదిగ ఆర్గనైజర్ కలిగిరి నరేష్ మాదిగ మాదిగ మహిళ సమాఖ్య గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జల రవలీల ఉపాధ్యక్షులు గజ్జల చిలకమ్మా ప్రధాన కార్యదర్శి గజ్జల మనమ్మ సహాయ కార్యదర్శి పెంటమ్మ ఈ కార్యక్రమంలో గజ్జల సమ్మయ్యపెద్ద అంబాల చెంద్రయ్య రాంబాబు సరయ్య పెద్ద మూతయ్య ఎల్లయ్య అనిల్ బన్నీ సమయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం... ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 4.0 ప్రకటన

ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 'ఏపీ ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ-4.0'ను ప్రకటించింది. 2025 నుంచి 2030 మధ్య కాలానికి వర్తించే ఈ సరికొత్త విధానం ద్వారా రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**లక్ష కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలే లక్ష్యం** ఈ కొత్త విధానం ద్వారా వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి ఏకంగా రూ. లక్ష కోట్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించుకుంది. దీని ద్వారా సుమారు లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లోకి చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (%మీవీజు%), స్టార్టప్‌లతో పాటు భారీ సంస్థలను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో పార్కులు** పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఏరోస్పేస్, రక్షణ రంగ క్లస్టర్‌లను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే 23 వేల ఎకరాల భూమిని గుర్తించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. "హబ్ అండ్ స్పోక్" నమూనాలో ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. ఏపీఐఐసీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించి ఈ పార్కులను అభివృద్ధి చేస్తుంది. ఈ పార్కుల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలకు అవసరమైన అప్రోచ్ రోడ్లు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులను ప్రభుత్వమే కల్పించనుంది. ఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వ, ప్రైవేటు భూములను వినియోగించుకోవడానికి అనుమతినిచ్చింది.

**పెట్టుబడిదారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు "సింగిల్ డెస్క్ అప్రూవల్" విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా, పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, రాయితీలు కూడా ఇవ్వనున్నట్లు పాలసీలో స్పష్టంగా పేర్కొంది. ఈ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు లేదా కొత్త విధానం ప్రకటించే వరకు ఈ పాలసీ అమల్లో ఉంటుందని, ఇప్పటికే మంజూరు చేసిన ప్రయోజనాలను తగ్గించేది లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని మరియు చింత ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన చింత ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క అనంతరం చర్ల మండలం లక్ష్మీ నగర్ గ్రామములో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మరీయు భద్రాచలం ఏమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ గారితో కలిసి ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రతిపక్షాలు అడ్డగోలుగా మాట్లాడటం విడ్డూరంగా ఉంది





**- 10 ఏండ్లు అధికారంలో ఉండి ములుగు జిల్లాకు ఒక్క వెయ్యి ఇండ్లు కూడా ఇవ్వలేదు**

**- ప్రజా ప్రభుత్వం రాగానే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినం**

**- అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం.**

**- ములుగు ప్రజల రుణం తీర్చుకుంటాం.**

**- అభివృద్ధి చేయడమే మా లక్ష్యం**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 27 : చర్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు స్థానిక ఏ మ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మరియు ఎంపీ బలరాం నాయకు తో కలిసి అందించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు సీతక్క గారు ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని,

అర్హులందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని వెనుకబడిన ములుగు జిల్లా ను స్థానిక ఏమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి అభివృద్ధి చెయ్యడం జరిగింది అని రెండో విడతలో ఇంకా ఇండ్లు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రతి పక్షాల మాటలు నమ్మొద్దని మంత్రి అన్నారు ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## కళాశాలలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి

### కళాశాల విద్యార్థినులతో ఐద్వా సభ్యులు

జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కలాశాలలో విద్యార్థులకు సరిపడా మూత్రశాలలను ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు సాయిలీల డిమాండ్ చేశా రు. శుక్రవారం కళాశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. సుమారు 650 మంది విద్యార్థినులు ఉన్నా కేవలం మూడు మూత్రశాలలు మాత్రమే ఉండడం సిగ్గుచేట న్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమం లో కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి రేణు క, శ్యామల తదితరులు పాల్గొన్నారు.




# జూరాల భద్రత ప్రశ్నార్థకం!

**ఏళ్ల తరబడి సాగుతున్న గేట్ల మరమ్మతులు**

**ఎన్‌డీఎసఏ సూచనలు పట్టించుకోని వైనం**

**ఒక్కటే గ్యాంటీ క్రేన్.. తరచూ మొరాయింపే**

**వాహనాల రాకపోకలతో పొంచి ఉన్న ముప్పు**

**రూ.120 కోట్లతో బ్రిడ్జి.. కాగితాలకే పరిమితం**

**ఎడమవైపు కరకట్ట రోడ్డుపై భారీగా గుంతలు**

**చోద్యం చూస్తున్న పంచాయతీరాజ్, ఇరిగేషన్**

**నేడు ప్రాజెక్టు సందర్శించనున్న మంత్రి ఉత్తమ్**

**సేఫ్ జోన్‌లోనే మంజీరా బ్యారేజీ జూరాల రోప్‌లకు మరమ్మతులు: రాహుల్ బొజ్జా**

లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే జూరాల ప్రాజెక్టు భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఏళ్ల తరబడి గ్రీజింగ్ లేక గేట్లు కదలకపోవడం, రబ్బరు సీళ్లు పాడైపోవడంతో నీటి లీకేజీలు, గేట్లకు ఉండే రోప్‌లు(ఇనుప తాళ్లు) తుప్పు పట్టి తెగిపోవడం.. ఇలా ఒకటీ, రెండు కాదు చాలా సమస్యలు ప్రాజెక్టును పట్టి పీడిస్తున్నాయి. గేట్ల రోప్‌లు బలహీనంగా ఉన్నాయని 2019లో గుర్తిస్తే,2021 వరకు నిధుల కేటాయింపు జరగనే లేదు. చివరకు రూ.11 కోట్లతో టెండర్లు పిలిచినా 2023 వరకు పనులు ప్రారంభం కాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. శరవేగంగా చేయాల్సిన పనులను ఏళ్ల తరబడి సాగదీస్తుండడంతో ఇప్పుడు గేట్ల రోప్‌లు తెగిపోయే పరిస్థితి వచ్చింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలను పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్న వాదన వినిపిస్తోంది.



జూరాల ప్రాజెక్టుపై 62 క్రస్ట్ గేట్లు ఉండగా.. వాటిని మరమ్మతు చేసేందుకు ఒక్కటే గ్యాంటీ క్రేన్ అందుబాటులో ఉంది. గ్యాంటీ క్రేన్‌లోని మోటార్లు కాలిపోవడం, వేడెక్కడం, క్రేన్ కదలకపోవడం వంటి కారణాలతో గేట్ల మరమ్మతులు ఆలస్యం అవుతున్నాయి. మరో గ్యాంటీ క్రేన్ కావాలని అధికారులు ప్రతిపాదించినా మంజూరు కాలేదు. భారీ వరదలు వచ్చినప్పుడు ఏదైనా గేటు మొరాయిస్తే, లేపడానికి గ్యాంటీ క్రేన్ కావాలి. అలాంటి అత్యవసర సమయాల్లో గ్యాంటీ క్రేన్ మొరాయిస్తే పరిస్థితి ఏంటనేది అంతుబట్టడం లేదు. అలాగే, జూరాలపై భారీ వాహనాల రాకపోకలు నిషేధించినా.. యథేచ్ఛగా తిరుగుతున్నాయి. గద్వాల, ఆత్మకూరు, మక్తల్, నారాయణపేట పట్టణాలకు రాకపోకలు సాగించేందుకు కృష్ణానదిపై మరో వంతెన లేకపోవడంతో ఈ ప్రాజెక్టే దిక్కయింది. వాస్తవానికి భారీ వాహనాలతో ప్రాజెక్టుకు ముప్పు ఏర్పడుతుందని ఎన్‌డీఎసఏ అధికారులు గతంలోనే హెచ్చరించారు. దీంతో రెండేళ్ల క్రితం ప్రాజెక్టు దిగువన బ్రిడ్జి నిర్మాణానికి రూ.120 కోట్లతో ప్రతిపాదనలు పంపినా.. కాగితాలకే పరిమితమైంది. ప్రాజెక్టు పై నుంచి ఇప్పటికీ ఇసుక టిప్పర్లు, లారీలు, ఆర్టీసీ బస్సులు తిరుగుతుండడం గమనార్హం. అలాగే, ప్రాజెక్టు ఎడమవైపు కరకట్ట రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడగా.. వర్షాల సమయంలో నీళ్లు నిలిచిపోతున్నాయి. దీంతో కట్ట బలహీన పడే పరిస్థితి నెలకొంది. గుంతలకు మరమ్మతులు చేపట్టడంలో అటు ఇరిగేషన్ శాఖ, ఇటు పంచాయతీ రాజ్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నాయన్న ఆరోపణలు న్నాయి. "ప్రాజెక్టుపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని, ప్రత్యేకంగా బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించాం. ఒక్కటే గ్యాంటీ క్రేన్ ఉండటం ఇబ్బందిగా ఉందని, రెండో క్రేన్ కావాలని ప్రతిపాదించాం. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి మంజూరైతే ప్రాజెక్టుకు ఎంతో మేలు జరుగుతుంది" అని జూరాల ప్రాజెక్టు ఈఈ జుబేరుద్దీన్ తెలిపారు.ల

## గ్రామాల్లోని ప్రజలు కూడా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి డిపిఓ లలితా భాయ్




**జూన్ 27 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామాన్ని డిపిఓ లలిత భాయ్ ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ బేగం గ్రామాన్ని సందర్శించారు. ముందుగా డిపిఓ లలితా భాయ్ గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ రికార్డులను పరిశీలించిన అనంతరం గ్రామంలో వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడున్న చెత్త చెదారని తొలగించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది ఆదేశించారు. ఈ సందర్భంగా డిపిఓ లలితా భాయ్ మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం రోడ్ల పైన వేయకూడదని వీటివల్ల అంటురోగాలు వస్తాయని గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు అలాగే గ్రామ సిబ్బంది ప్రతిరోజూ విధులని శుభ్రపరచాలని తెలిపారు అలే గ్రామ సచివాలయ సిబ్బంది కూడా ప్రజలలో అవేర్నెస్ తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి అశ్విని కుమార్ పంచాయతీ సెక్రెటరీ కిషోర్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల క్లస్టర్ కో కన్వీనర్ గా కనకణపల్లి మంజు తారక్



**అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 27:** మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ గా తెదేపా నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కనకణ పల్లి మంజు తారక్ కు అవకాశం దక్కింది. ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన నియోజకవర్గ రథసారథి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. నాకు ఈ బాధ్యత ను సక్రమంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం నూతన మండల కన్వీనర్ గా నియమించబడ్డ దేవగానపల్లి ఈ కృష్ణమూర్తి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ముగ్గురు యువకుల మృతిపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి



**ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్ 27:పల్లె వెలుగు** బుట్టాయగూడెం మండలం అచ్చిపాలెం గ్రామానికి చెందిన గ్రామకమిటి అధ్యక్షులు మడి సోమరాజు కుమారుడు మరియు వారి స్నేహితులు దండుపూడి సమీపంలోని బైనేరు వాగులో స్నానాలకు దిగి ముగ్గురు యువకులు మృతి చెందడంపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బుట్టాయిగూడెం మండలంకు చెందిన తెల్లం సీతారాముడు,తెల్లం కిషోర్, దేవేంద్ర కుమర్ స్నానాలకు వెళ్లి మృతి చెందడం పై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## అంగన్వాడి వర్కర్స్ యూనియన్ లీడర్ల ఎంపిక




**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 27:** గుడిబండ ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్ యూనియన్ ఎంపిక సమావేశంలో అమరాపురం మండలం నాగమణి గుడిబండ ప్రాజెక్ట్ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలిగా ఎంపికైనట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కార్యదర్శి మహాదేవమ్మ, కోశాధికారి లక్ష్మీదేవమ్మ లు, అమరాపురం సెక్టర్ లీడర్లుగా కే అనసూయమ్మ, లక్ష్మీదేవమ్మ, బసవన్నపల్లి సెక్టర్ లీడర్లు సరస్వతమ్మ, రామక్క, హేమావతి సెంటర్ లీడర్లు అనసూయమ్మ త్రివేణి లను ఏకగ్రీవ ఎంపిక చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అలానే జులై 9 వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

## విద్యార్థులతో చెత్త ఎత్తించడం ఏంటి ? ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు





**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూన్ 27**, కుప్పం : కుప్పం మండలం, బైరు గాని పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత శుక్రవారం పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారాలను శుభ్రం చేయించారు. స్వీపర్లు ఉన్న విద్యార్థుల చే పనులు చేయించడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలోని పాఠాలు చెప్పాల్సిన సమయంలో పాఠశాల ఆవరణ చుట్టూ చెత్త శుభ్రం చేయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సైతం మండిపడుతున్నారు. విద్యార్థుల చేత చెత్తను ఎత్తించిన వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇటువంటి ఉపాధ్యాయుల పట్ల జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు ఏ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## రామ సుబ్బారెడ్డిది ముమ్మాటికి హత్య మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి




**మహానంది జూన్ 27 పల్లె వెలుగు** మహానంది మండలంలోని మసీదుపురం గ్రామానికి చెందిన మునగాల రామసుబ్బారెడ్డిది ముమ్మాటికీ హత్య అని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆరోపించారు.శుక్రవారం మసీదుపురం గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని సీతారామపురం,మసీదుపురం తో పాటు బండి ఆత్మకూరు మండలం ఒక గ్రామంలో జరిగిన వైసిపి కార్యకర్తల హత్యలు మద్యం మత్తులో చేసినవేనని విమర్శించారు.వీటన్నిటికీ కారణం గ్రామాల్లో బెల్ట్ షాపులు ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతుండడం అని ఆరోపించారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఇది ఎంతో కాలం నిలబడదని పేర్కొన్నారు. వచ్చేనెల నాలుగో తేదీ నుండి వైయస్సార్ పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై పోరాడడానికి ప్రత్యేక కార్యాచరణతో పలు కార్యక్రమాలు పార్టీ తరఫున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మసీదుపురంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ లక్ష్మిరెడ్డి,వైఎస్ఆర్సిపి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.లల

## మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది జూన్ 27 (పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి శుక్రవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి,ఆలయ వేద పండితులు,అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గ్రామాలలో పారిశుద్ధ్యం కాపాడి.. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

### జిల్లా పంచాయతీ అధికారి లలితా భాయ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 27 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం లోని నల్లగట్ల గ్రామాన్ని శుక్రవారం నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ తో కలిసి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపిఓ లలితా బాయ్ మాట్లాడుతూ .ప్రస్తుత వర్షాకాలం సందర్భంగా గ్రామంలో ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శానిటేషన్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని డీ పిఓ తెలిపారు. గ్రామ అధికారులు సిబ్బంది ప్రజారోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయించి ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలని డిపిఓ లలితా బాయ్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నూర్జహాన్, ఈ ఓ ఆర్ డి అశ్విని కుమార్, గ్రామ కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించండి.

### స్మార్ట్ మీటర్లు బలవంతంగా బిగిస్తే అడ్డుకుంటాం:

### - సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ హెచ్చరిక



**బి మఠం పల్లె వెలుగు జూన్ 27** రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తే అడ్డుకుంటామని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బ్రహ్మంగారిమఠం మండలంలో శుక్రవారం పాతూరు, అంబేద్కర్ నగర్, రవీంద్ర నగర్ లోని ప్రతి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా ప్రజలకి అవగాహన కల్పించి స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని హామీ ఇచ్చి నేడు అధికారం లోకి వచ్చాక అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆయన అన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోవింద్, సుబ్బమ్మ, అజయ్, కార్యకర్తలు అరవింద్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎస్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ నాయక్



**బనగానపల్లె జూన్ 27 పల్లె వెలుగు** వైసీపీ రాష్ట్ర ఎస్టీ ప్రధాన కార్యదర్శిగా కోవెలకుంట్ల పట్టణానికి చెందిన గిరిజన కాండ్లావత్ శ్రీనివాస్ నాయక్ ను వైఎస్ఆర్ పార్టీ విభాగం నియమించింది. శుక్రవారం శ్రీనివాస్ నాయక్ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం లో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తన వినయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి బనగానపల్లె నియోజకవర్గం యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. తన మీద నమ్మకంతో పెద్దలు అందించిన ఈ పదవికి న్యాయం చేస్తానని కాండ్లవత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## హెూలీ స్టిక్ హాస్పిటల్స్, గాంధీ రోడ్ ,

**ప్రొద్దుటూరు. పల్లె వెలుగు జూన్ 27** ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త హెూలీ స్టిక్ హాస్పిటల్స్ వారు జులై 1వ తేదీన ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఉచితంగా గుండె సంబంధిత ఈసీజీ, 2డి ఈ సి హెచ్ ఓ మరియు ఎముకలు, కీళ్లు, నరములు సంబంధిత మరియు బిపి, షుగర్, థైరాయిడ్ మొదలగు సమస్యలకు స్పెషలిస్ట్ డాక్టర్ల చే ఉచితంగా చూడబడును కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవలసినదిగా కోరుతున్నాము, తేదీ : 01-07-2025 మంగళవారం మరియు 2-7 -2025 బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు **స్థలం:** శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్, హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె జూన్ 27 పల్లె వెలుగు** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు. శుక్రవారం సందర్భం గా అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైకాపా యువ నాయకుడు నాగరాజు మృతి తీరని లోటు

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 27:** మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకుడు చిరుతహళ్లి నాగరాజు హృదయ ఘాతం తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు హలుకూరు కాంతా రాజు మరియు వైకాపా నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు శివన్న వారి సన్నిహితులతో కలిసి వెళ్లి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని భార్య, పిల్లలు, తల్లిదండ్రులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోకనాథ్, ఎంపీపీ ఈరన్న, కెంకెర మంజునాథ్ రెడ్డి, హేమవతి సత్తన్న, గొల్ల మారంపల్లి చిత్తన్న, బీడీ నర్సింమూర్తి తదితరులు నివాళులర్పించారు.



# హుండీల లెక్కింపు





**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 27 పల్లె వెలుగు** (27.06.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ 4,78,54,875/- నగదు రాబడిగా లభించింది. ఇందులో ఆలయాల హుండీల ద్వారా రూ.4,70,34,342/- లు మరియు అన్నప్రసాద వితరణ హుండీల ద్వారా రూ. 8,20,533/-2 లు మొత్తం వెరసి రూ 4,78,54,875/-లు లభించాయి కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 31 రోజులలో (26.05.2025 నుండి 26.06.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే అన్నప్రసాద వితరణ హుండీల రాబడిని భక్తులు (17.02.2025 నుండి 26.06.2025 వరకు ) సమర్పించడం జరిగింది. అదేవిధంగా 842 యుఎస్ఏ డాలర్లు. 121 సౌదీ రియాల్స్, 218- కువైట్ దినార్స్, 145 %-% యు.ఏ.ఈ దిర్హమ్స్, 70- మలేషియా రింగిట్స్ 8 సింగపూర్ డాలర్లు, 35 ఇంగ్లాండు పౌండ్సు, 20- ఎ.యు.ఎస్ డాలర్సు, 30 హంకాంగ్ డాలర్లు, 10- కెనడా డాలర్లు, 600 శ్రీలంక రూపీస్. 15 %-% యూరోస్, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. కాగా అప్రైజర్ రాని కారణంగా ఈ రోజు జరిగిన హుండీల లెక్కింపులో బంగారు, వెండి లెక్కించలేదు. ఈ రోజు లభించిన బంగారు, వెండిని కూడా తిరిగి హుండీలోనే సమర్పించడం జరిగింది. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రమణమ్మ, ఎస్. మోహన్, జిల్లా దేవదాయశాఖ అధికారి, నంద్యాల, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆయా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**పుస్తకాల అమ్మకాన్ని అధిక ఫీజులు అరికట్టలేని ఎనిమిది జిల్లాల విద్యాశాఖ అధికారులు...**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్....**

**కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 27** కడప నగరంలోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్జెడి వారి కార్యాలయం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, రాయలసీమ వ్యాప్తంగా 8 జిల్లాల విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో అక్రమ పుస్తకాల విక్రయాలను అధిక ఫీజులను అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు విమర్శించారు, ఆయా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి పెంచి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై ఎటువంటి విజిట్లు చేపించకుండా ధనార్జనే ధ్యేయంగా చేసుకొని మండల విద్యాశాఖ అధికారులను డ్యూటీలు చేసినా చేయకపోయినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మరి కొంతమంది మండల విద్యాశాఖ అధికారులు 10 సంవత్సరాలు దాటిన కూడా అదే మండలానికి పరిమితంగా ఉన్న ఆయా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల కోసం పనిచేయాల్సిన విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అన్యాయం చేస్తూ పనిచేస్తున్నారని వారు విమర్శించారు, కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలల్లో ఎటువంటి పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయకుండా పేరెంట్స్ కమిటీ ప్రకారం ఫీజులు ఏర్పాటు చేయకుండా వచ్చిన ఫీజు అమౌంట్ను స్కూల్ డెవలప్మెంట్ కోసం ఉపయోగించకుండా వారి ఆదాయాన్ని పెంచుకుంటున్నారు తప్ప స్కూల్ ఫ్యాకల్టీ కి గాని స్కూల్ డెవలప్మెంట్ కోసం కానీ ఒక్క రూపాయి ఖర్చు చేయడం లేదని నామమాత్రపు బిల్లులు ఆడిట్లో చూపిస్తూ పాపం కడుపుతున్నారని ఇటువంటి పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వారు హేళన చేశారు, మరికొన్ని పాఠశాలలు పర్మిషన్ లేకపోయినా నడుపుతున్నారు వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవని మండలానికి ఇద్దరు ఎంఈఓ లు ఇచ్చినా కూడా వీళ్లు ఏమాత్రం విద్యార్థులకు ఉపయోగపడటం లేదని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు కోసము మాత్రమే పనిచేస్తున్నారని వారు విమర్శించారు, ఏ ఒక్క పాఠశాలలో విద్యార్థులకు మానసికంగా ఉపయోగపడే ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించడంలో పూర్తి నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు, మరి కొన్ని పాఠశాలలో క్వాలిఫై




టీచర్స్ లేకుండా క్వాలిఫై టీచర్స్ అయితే ఎక్కువ జీతం ఇవ్వవలసి వస్తుందని రికార్డ్స్ లో మాత్రం క్వాలిఫై వాళ్ళు ఉంటారు, చూసేదానికి మాత్రం క్వాలిఫై టీచర్లు లేరని అపార్ట్మెంట్లలో షాపింగ్ కాంప్లెక్స్ లో కనీసం మౌలిక వసతులు మరుగుదొడ్లు,మంచినీరు విద్యార్థులకు సరిపడా గదులు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఆయా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులపై తక్షణమే రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి గారు ఇటువంటి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని పుస్తకాల అమ్మకాన్ని అధిక ఫీజులను అరికట్టాలని లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు పవన్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.....

# అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం.



**ములుగు ప్రజల రుణం తీర్చుకుంటాం.**
**అభివృద్ధి చేయడమే మా లక్ష్యం.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 27 :** ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని, అర్హులందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండల కేంద్రం నుండి జీవింతరావు పల్లి గ్రామం మీదుగా గణేష్ పల్లి వరకు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు విస్తరణ పనులు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ములుగు నియోజకవర్గానికి సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించనున్నారని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు ములుగును మున్సిపాలిటీగా, మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లిగా మండలం గా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. తాను ఎంపీ బలరాం నాయక్ కలిసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని, జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు మాజీలు కలిశారు.. అభివృద్ధికి అడుగులు వేస్తారా?

**అయోమయంలో ఉన్న కార్యకర్తలకు ఈసారైనా న్యాయం జరిగినా?**
**అందరు కలిసి ముందుకు సాగితే సాధించలేనిది ఏముంది**



**ఆదోని ప్రతినిధి, జూన్ 27, పల్లె వెలుగు** ఒకరేమో మాజీ ఎమ్మెల్యే, మరొకరేమో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరిద్దరి మధ్య గడ్డి వేస్తే భగ్గుమంటుది అన్న ఆదోని నియోజకవర్గం ప్రజల అనుమానాలకు ఒక్కసారిగా సమాధానం దొరికిందని చెప్పవచ్చు. అది ఏమిటంటే టీడీపిలో ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఆదోని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధిర భాస్కర్ రెడ్డి కి కొన్ని కొన్ని ఏళ్ల నుండి వర్గ పోరు కొనసాగుతూ వస్తుందని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో సీటు కోసం, ఎన్నికల అనంతరం కొత్త ఇన్చార్జి కోసం ఉరవూరిగా పోటీ పడుతూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఒకే పార్టీలో ఉంటూ ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందిస్తూ ఆదోనికి పెద్దదిక్కుగా టిడిపిలో కొనసాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలోనే భాస్కర్ రెడ్డి కూడా మార్కెట్ చైర్మన్గా సేవలు అందించారు.. జిల్లాలో సీనియర్ నేతగా ఆదోనిలో టిడిపికి పెద్దదిక్కుగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కొనసాగుతూ వచ్చారు. కానీ వీరి మధ్య ఏం జరిగిందో ఏమోగానీ 2020 నుండి 2024 ఎన్నికలకు వరుకు వారు వర్గాలుగా విడిపోయి ఎవరి కార్యక్రమాలు వారు చేసుకుంటూ వస్తున్నారు. కానీ ఉన్నట్టుండి ఒకే వేదిక పై మీనాక్షి నాయుడు భాస్కర్ రెడ్డి కనిపించడంతో కార్యకర్తలతో పాటు ఆధుని నియోజకవర్గ ప్రజలు కూడా అవాక్కయ్యారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని జేబీ గార్డెన్ లో జరిగిన టిడిపి కార్యక్రమంలో మీనాక్షి నాయుడు భాస్కర్ రెడ్డి ఒకే వేదికపై పక్క పక్కనే కూర్చుని గుసగుసలాడడం వర్గ పోరుకు తెరపడింది అని కార్యకర్తలు చర్చించుకోవడం జరిగింది. వీరిద్దరూ ఒక్కటిగా కలిసిమెలిసి ముందుకు సాగితే ఆదోని అభివృద్ధితోపాటు కార్యకర్తల ఉనికి కూడా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ మనమంతా అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉంటేనే ఏదైనా సాధించగలమని మనలో మనకు లేనిపోని చెప్పి కొట్టి రాజకీయ లబ్బి పొందుతున్నారు అన్న విషయాన్ని కూడా ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే కాలంలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కూడా తాను కట్టబడి కార్యకర్తల అభ్యున్నతకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా భాస్కర్ రెడ్డి నంది న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ టిడిపిలో తమకు ఎలాంటి విభేదాలు లేవని కావాలనే కొంతమంది రెచ్చగొట్టారే గాని తమ ఎప్పుడు కూడా కలిసిమెలిసి ఉంటామని ఆయన తెలిపారు. తాము కలిస్తే కార్యకర్తలకు లబ్ధి చేకూరుతుందని అనుకుంటే తాము చచ్చేంత వరకు కూడా విడిపోమని ఆయన తెలిపారు. ఇద్దరు మాజీలు కలవడంతో ఆదోనిలో అభివృద్ధి మరింత కొనసాగుతుందని చెప్పవచ్చు. ఏది ఏమైనాప్పటికీ వారిద్దరి కలయిక ఆదోనిలో జరుగుతున్న చర్చకు తెర పడిందని చెప్పవచ్చు. వీరిద్దరి కలయిక ఇలాగే కొనసాగాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## చదువు నేర్పించాల్సిన చోట కూలి పనులా?

**మాజీ మంత్రి రోజా**



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 27** కుప్పం : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలో విద్యార్థుల బతుకు విలువ ఇదేనా అంటూ మాజీమంత్రి రోజా ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. స్వీపర్లు ఉన్న బైరుగానపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులే విద్యార్థులతో చెత్త ఎత్తిస్తున్నారని ఆమె విమర్శించారు. చదువు నేర్పించాల్సిన చోట కూలి పనులా? ఇది విద్యాలయమా? లేక శిక్ష శిబిరం అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా మంత్రి లోకేష్ విద్యాశాఖ పై దృష్టి పెట్టాలని ఆమె వెల్లడించారు.

## పెనుగొండలో గుడుంబా అమ్మకం కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు.



**కేసముద్రం, జూన్ 27 పల్లె వెలుగు ):** శుక్రవారం మండలం లోని పెనుగొండ గ్రామంలో గుడుంబా అమ్మకం స్థావరాలపై వరంగల్ ఎన్ ఫోర్స్ మెంట్, మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్, గూడూరు ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు, మహబూబాబాద్ డిపిఈఓ బి కిరణ్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించినట్లు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిఐ తెలిపారు. ఈ దాడులలో 4 కేసులు నమోదు చేసి, 10 మందిని అదుపులోకి తీసుకుని 40 లీటర్ల నాటు సారా, 5 సెల్ ఫోన్లను నిందితుల నుండి స్వాధీనం చేసుకొని కేసముద్రం తహశీల్దార్ వివేక్ ముందు బైండోవర్ చేశామని గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి తెలిపారు. ఈ దాడులలో వరంగల్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ కె.నాగయ్య, ఎస్ఐ ఎన్.రజిత, మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ సిఐ నీరజ, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ కిరీటి, గూడూరు సిఐ ఎన్ బిక్షపతి, ఎస్ఐ రాజేశ్వరి, వరంగల్ ఎన్ ఫోర్స్ మెంట్ సిబ్బంది, మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి మాట్లాడుతూ నాటు సారా కేంద్రాలపై, నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారు, అమ్మడం, కొనడం, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర, ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసినా, నిలువ చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

### దొరికిన వాళ్లను దొరికినట్టు నరికి చంపాడు...
### మరణశిక్ష విధించిన విశాఖ కోర్టు

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన పెందుర్తి మండలం జుత్తాడ సామూహిక హత్యల కేసులో విశాఖపట్నం న్యాయస్థానం శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని అత్యంత పాశవికంగా నరికి చంపిన కేసులో నిందితుడైన బత్తిన అప్పలరాజును దోషిగా తేల్చిన కోర్టు, అతనికి మరణశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది.

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం.





## వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

## రహదారులు మెరుగుతో రాకపోకలలో సౌలభ్యం.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పలు రోడ్ల పనుల శంకుస్థాపన, ఉచిత వైద్య శిబిరం సందర్శనలో...

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 27 :** ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని బ్రాహ్మణ పల్లి , ఎకె మల్లారామ్ గ్రామమాల్లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను, ఎకె మల్లారామ్ గ్రామంలో ఎస్ టి . కాలనీ లో అంతర్గత అంతర్గత రహదారుల ( సి సి రోడ్లు) నిర్మాణం, అకినేపల్లీ మల్లారం మల్లారం 15.00 లక్షలు, సి/ఓ అకినెపల్లి మల్లారాంలో కి. మీ. 4/5 వద్ద తక్కువ స్థాయి కారణ మార్గం రూ. 2.42.00 లక్షలు,ఎస్ / ఆర్ నుండి ఆర్/ఎఫ్ ఆర్%ఒ%బి రోడ్. అకినెపల్లి మల్లారామ్ కి. మీ. 2/0 నుండి 4/0 వరకు రూ. 200 లక్షల నిధులతో రోడు నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వికాస్ అగ్రి ఫౌండేషన్ , నాసి రెడ్డి సాంబశివ రెడ్డి సౌజన్యం తో ఎకె మల్లారామ్, ధోమ్మెడా, కేశవపూర్, చిన్నకుంట గ్రామాల ఎస్ టి రైతులకు 500 ఎకరాలు బి పి టి 5204 ,ఎం టి యు 1010 విధానాలను మంత్రి సీతక్క, ఎం పి బలరాం నాయక్ తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ రహదారుల పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు రాకపోకలలో సౌలభ్యత కలుగుతుందనీ, ములుగు జిల్లాలో అభివృద్ధి మరింత వేగంగా జరగనుందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఏకే మల్లారం అంటే నాకెంతో అభిమానం అని, జిల్లాలో మొహమ్మద్ గౌస్ పల్లి నుండి మొదలుపెడితే ఏకే మల్లారం వరకు అభివృద్ధి పనులు ప్రారంభిస్తూనే ఉన్నామని, పి హెచ్ సి సబ్ సెంటర్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని, ఈ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం ఉన్నందున వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వారికి సంబంధించిన మందులను ఎక్కువ శాతం అందుబాటులో ప్రైమరీ హాస్పటల్లో ఉంచుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంలో భారీ వర్షాల వలన ఈ గ్రామం చుట్టూ రహదారులు రాకపోకలు నిలిచిపోవడం పడవల సహాయంతో నిత్యవసర సరుకులను స్వచ్ఛంద సంస్థల ద్వారా అందించామని, ఇండ్లు లేనివారికి మొదటి విడతలో కొన్ని ఇండ్లను మంజూరు చేశాం రెండవ విడుతలో అర్హులను గుర్తించి ఇండ్లను అందిస్తామని అన్నారు. పి హెచ్ సి లో సబ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తాం అని, గ్రామంలో ప్రభుత్వ నిధులు ఎక్కువ శాతం లో అందిస్తామని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా రాష్ట్రంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మన సీఎం రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు, ప్రతి పేదవాడికి సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచామని, మన అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందిస్తామని, జిల్లా యంత్రాంగం కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వ అమలు చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అందించడంలో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా అందిస్తామని, ఏ ఒక్కరు కూడా నిరుత్సాహపడ కూడదని ఇప్పటివరకు మొదటి విడత ఇండ్ల మంజూరు జరిగిందని, రెండో విడత లో మిగిలిన నిరుపేదలకు మంజూరు చేయబడతాయని అన్నారు. గతంలో వాజేడు వెంకటాపురం మండలాలలో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోయారని, రైతులు ఈసారి ఎవరి దగ్గర విత్తనాలు కొనుగోలు చేస్తే వారి నుండి రసీదు తీసుకోవాలని, విత్తనాలను ఎవరైనా రసీదు లేకుండా విక్రయించినట్లయితే వారి వివరాలు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికీ తెలుపాలని సూచించారు. అంతకుముందు మంత్రి సీతక్క, మంగపేట మండలంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లూరు గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, వైద్య పరీక్షలకు వచ్చిన రోగుల తో వైద్య సేవల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించుటలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖను సూచించారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రులలో నే వైద్య సేవలను పొందాలని, గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య సేవలను వినియోగించి కోవాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి బీపి, షుగర్ మరియు రక్త పరీక్షలను నిర్వహించి వైద్య సేవలను అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకుని, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు గ్రామాలలో నిరంతరంగా ఫీవర్ సర్వే, లార్వా డి వాటరింగ్ కార్యక్రమాలు నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నపిల్లలకు జ్వరాలు వస్తే ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి తక్షణమే చికిత్సను అందించాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 120 మందికి వైద్య సేవలు అందించామని అలాగే 15 జ్వరము కేసులు, బిపి 35 షుగర్ 22, 15 మందికి రక్తపూతల పరీక్షలు నిర్వహించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ యమున తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ , ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ జిల్లా కీటకజనిత నియంత్రణాధికారి డాక్టర్ చంద్రకాంత్, ప్రజా ప్రతినిధులు, రైతులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# దమ్మాయిగూడ మునిసిపల్ కమిషనర్‌ను కలిసిన హైమద్‌గూడ డబల్ బెడ్రూమ్ ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు



**దమ్మాయిగూడ పల్లె వెలుగు 27 :** దమ్మాయిగూడ మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సాన్నిహిత్యపూర్వక సమావేశంలో, హైమద్‌గూడ డబల్ బెడ్రూమ్ ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు నూతన మునిసిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, అసోసియేషన్ సభ్యులు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపి, వారి కొత్త బాధ్యతల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. సమావేశంలో హైమద్‌గూడ ప్రాంతంలో డబల్ బెడ్రూమ్ పథకాల అమలు, స్థానిక సమస్యలు, మరియు అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ జరిగింది. కమిషనర్ వెంకట్ రెడ్డి సమాజాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను పంచుకున్నారు మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రెస్ రిపోర్టర్స్ సహకారాన్ని కోరారు. ఈ సందర్భంగా, ప్రెస్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు సమాజంలో పారదర్శకత మరియు సమర్థవంతమైన యంత్రాంగాన్ని నిర్మించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు కుమ్మరి రాజు, సందీప్, జంగిలి శివకుమార్, వినోద్, గుంటి సహదేవ్, చారి, మరియు పాషా పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి.



**కేసముద్రం, జూన్ 27 పల్లె వెలుగు** విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలం మర్రితండా గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మర్రితండ గ్రామానికి చెందిన బాధిత రైతు భూక్య లక్ష్మణ్ రోజు మాదిరిగానే ఎద్దును మేతకు గ్రామ శివారుకు తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభం పక్కకు వెళ్లడంతో ఎర్త్ వైర్ కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఎద్దు మృతి చెందినట్లుగా బాధిత రైతు కన్నీరు మున్నీరయ్యాడు. విద్యుత్ శాఖ, పశు సంరక్షణ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు భూక్య లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కాడెద్దు సుమారు రూ.65 వేల విలువ ఉంటుందని స్థానిక రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ రవీందర్, లైన్ మెన్ వాంకుడోత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి.

## హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్.



**కేసముద్రం, జూన్ 27(పల్లె వెలుగు** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కేసముద్రం హౌసింగ్ ఏఈ బొమ్మగాని అభినయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు వచ్చిన వారు మాత్రమే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్లానింగ్ ముగ్గు పోసిన అనంతరం గ్రామంలోని కార్యదర్శి ద్వారా ఫోటోను యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400 పీట్ల నుండి 600 ఫీట్ల లోపు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు ఉచిత ఇసుక కూపన్లు మంజూరు చేయబడతాయని, ఎటువంటి రుసుములు లేకుండా పూర్తి ఉచితంగా 8 ట్రాక్టర్లు అందజేయడం జరుగుతుందన్నారు. 150 బస్తాల సిమెంటు, 8 క్వింటాల స్టీల్ (సలాక), 20 ఎంఎం కంకర నాలుగు ట్రాక్టర్లు, 40 ఎంఎం కంకర రెండు ట్రాక్టర్లు, బేసుమెంటు రాయి మూడు ట్రాక్టర్లు, సిమెంట్ ఇటుకలు 2150 లతో నిర్మాణం చేయాలని, తప్పనిసరిగా గృహ నిర్మాణంలో టాయిలెట్ నిర్మాణం చేపట్టాలని, మేస్త్రీలు గోడ కొలతల ప్రకారం చదరపు అడుగుకి రూ.300 చొప్పున మాత్రమే తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూన్ 27 :** కుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు పరిశీలించారు. జూలై రెండవ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతిపురం మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో హెలి ప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు కలెక్టర్ సుమిత్ దిశా నిర్దేశం చేశారు.



# జీవో నెం. 49 విడుదలైన నేపథ్యంలో మావోయిస్టు పార్టీ లేఖ, పైన మంత్రి సీతక్క స్పందించిన తీరు





**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 27 :**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్కను ఉటంకిస్తూ మావోయిస్టు పార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ పేరుతో విడుదలైన లేఖ తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ లేఖపై మంత్రి సీతక్క సైతం స్పందిస్తూ మీడియాతో మాట్లాడడం గమనార్హం. ఈ నేపథ్యంలో మావోయిస్ట్ పార్టీ మంత్రి సీతక్కను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలేమిటి? ఆమెను నేరుగా మావోయిస్ట్ పార్టీ హెచ్చరించిందా? అనే ప్రశ్నలు ఈ సందర్భంగా రేకెత్తుతున్నాయి. మావోయిస్టు పార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి పేరుతో విడుదలైన లేఖలో జీవో నెం. 49ను ప్రధానంగా ప్రస్తావించడం గమనార్హం. ఈ జీవో పులుల కోసమా? మావన పులుల కోసమా? అనే శీర్షికతో మావోయిస్ట్ పార్టీ ఆ లేఖను విడుదల చేసింది. టైగర్ ఫారెస్ట్ కారిడార్ పేరుతో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని వివిధ మండలాల ప్రజలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని ఆ లేఖలో మావోయిస్ట్ పార్టీ ప్రధానంగా డిమాండ్ చేసింది. ఈ లేఖలోనే మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని పరిస్థితులను మావోయిస్ట్ పార్టీ ప్రస్తావించింది. "ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులతో, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి రాజ్యం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్ గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయగారు ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదు అనేది అందరూ అనుకుంటున్నారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ గురించి, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చినటువంటి పెసా చట్టం గురించి, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్ఏగాని, 1/70 చట్టం గురించి సీతక్క మరచిపోయిందా? రాహుల్ గాంధీ ఆదివాసీల గురించి, భారత రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా? తెలంగాణా రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తున్నది." అని జగన్ పేరుతో విడుదలైన లేఖలో మావోయిస్టు పార్టీ పేర్కొంది. ఏటూరునాగారంలో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ మావోయిస్టుల పేరుతో విడుదలైన లేఖపై మంత్రి సీతక్క కూడా స్పందించారు. మావోయిస్టు పార్టీ ఇచ్చిందా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు. అయితే లేఖలో లేని అంశాలపై ఒక రాజకీయ పార్టీ పత్రికలు, మీడియా సంస్థలు సొంత వ్యాఖ్యానాలు చేస్తున్నాయి. మహిళ అని చూడకుండా అసభ్య పదజాలాన్ని వాడుతూ తమ రాజకీయ కక్షను తీర్చుకుంటున్నాయి. మహిళపై అసభ్య పదజాలాన్ని వినియోగించడం ఆవేదన కలిగిస్తోంది. ఒక మహిళను పట్టుకుని సిగ్గులేదా? అని రాయడం ఏం జర్నలిజం? నేను ఎన్నడూ ప్రజలకు దూరంగా లేను. వారంలో రెండు మూడు రోజులు ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. నన్ను ఎన్నికల్లో ఓడించాలని ఎన్నో శక్తులు పని చేశాయి. అవే శక్తులు ఇప్పుడు నన్ను టార్గెట్ చేస్తున్నాయి. ఒక కోయ మహిళలకు జనరల్ పోర్ట్ ఫోలియో దక్కడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది. గడచిన 75 సంవత్సరాల్లో మొట్టమొదటిసారిగా ఒక కోయ మహిళకు జనరల్ పదవి వస్తే సహించలేకపోతున్నారు. నా వ్యక్తి గత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారు. జీవో 49తో అడవి బిడ్డలు నష్టపోతారని ఆ జీవోను వ్యతిరేకించాను. మా జీవితాలకు గొడ్డలి పెట్టులాంటి జీవోను రద్దు చేయాలని కోరాను. గిరిజన సంక్షేమ మంత్రిని కాకున్నా, పార్టీలకతీతంగా ఎస్టీ ఎమ్మెల్యేలందరితో సమావేశమై జీవో 49ను రద్దు చేయాలని తీర్మాణించాం. ఏ హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా నేను ఆదివాసీ అడవి బిడ్డనే. వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం. ఆదివాసీలు, అణగారిన వర్గాల కోసం విపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేశాను. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులకు మేలు చేసేలా అధికారాన్ని వినియోగిస్తున్నాను. అడవి బిడ్డల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటున్నాం. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఘటనలు మా దృష్టి రాగానే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో, సీసీఎఫ్ సువర్ణతో స్వయంగా మాట్లాడాను. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు జరగకుండా చర్యలు చేపడుతామని వారు హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలోనైనా, అధికార పక్షంలోనైనా నాదొక్కటే నినాదం. కొత్త అడవి కొట్టొద్దు.. పాత అడవిని వదిలిపెట్టొద్దు.. అన్నదే నా విధానం. అప్పుడైనా, ఇప్పుడైనా అదే నా పోరాటం" అని మంత్రి సీతక్క అన్నారు. మొత్తంగా జీవో నెం. 49 విడుదలైన నేపథ్యంలో అటు మావోయిస్టు పార్టీ లేఖ, ఇటు మంత్రి సీతక్క స్పందన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com